నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 12, మార్చి 2025 16 పేజీలు



# రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పై 25శాతం రిబేటు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ, ప్రభాతవార్త, మార్చి 11
రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు ఈ నెల 31 లోగా ఎల్ఆర్ఎస్ ను చెల్లించిన వారికి 25!! రిబేటు ఇస్తున్న విషయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా పెద్ద ఎత్తున అవగాహన

2లో...

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై.. ఫోకస్



## ఎల్ఆర్ఎస్‌కు క్యూ ఆర్ కోడ్

- వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్
- పరిష్కారానికి నోచని దరఖాస్తులు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు
- ఈనెల 31 పరిష్కారానికి తుది గడువు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
పరిష్కారానికి నోచని ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. దీర్ఘకాలంగా దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పురపాలక శాఖ అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు నడుం బిగించారు. స్థలాలు ఖరీదు చేసిన యజమానులకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఇంతకుముందు దరఖాస్తులు అనుమతికి మాత్రమే అవకాశం ఇచ్చిన ప్రభుత్వం ఇటీవల వన్ టైం సెటిల్మెంట్ కు అవకాశం కల్పించింది. అంతేకాకుండా క్యూఆర్ కోడ్ను అమలు చేసి దరఖాస్తులు పెండింగ్లో ఉంచకుండా పురపాలక శాఖ అధికారులు చర్యలు చేపట్టారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు, నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా మున్సిపాలిటీల్లో వేల సంఖ్యలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కారం జరగలేదు. పరిస్థితులను గమనించిన ప్రభుత్వము ఈనెల 31 వరకు పరిష్కరించుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో అధికారులు దరఖాసుదారులను అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. దరఖాస్తుల పరిష్కారం పై ఫోకస్ పెట్టారు. సూర్యాపేట జిల్లాలోని

2 లో..



# ప్రతి నెలా చివరి వారంలో.. సివిల్స్ డే నిర్వహించాలి

- ప్రతి మూడు నెలలకోసారి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి
- జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



2 లో..

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త మార్చి 11
ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధ్యక్షతన కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్ ,కొంకతి లక్ష్మీనారాయణ ,జిల్లా శంకర్ లు మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్



# అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

- నగదు, బంగారు ఆభరణాలు, సెల్ ఫోన్స్ స్వాధీనం
- గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలక వీడు, హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డ దొంగలు
- కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ నరసింహ

2వ పేజీలో..



# యాదగిరిగుట్టలో.. దారుణం

- పశువుల్లా మారి పనికందు ప్రాణం తీసిన వైనం
- శిశువు (ఆడపిల్ల) మృతదేహం లభ్యం

యాదగిరిగుట్ట మార్చి 11 ప్రభాతవార్త:

# ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

ఐదు మున్సిపాలిటీలలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు 65,209 ఉండగా 12,932 దరఖాస్తులు మాత్రమే పరిష్కారమయ్యాయి. మిగిలినవి పరిష్కరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. నల్లగొండ జిల్లాలో 72,642 దరఖాస్తుల గాను 24,290 దరఖాస్తులు మాత్రమే పరిష్కారమయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 55,362 దరఖాస్తులు రాగా10,597 దరఖాస్తులు మాత్రమే ఇప్పటివరకు పరిష్కారమయ్యాయి. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నిటిని పరిష్కరించనున్నారు. దరఖాస్తులు పరిష్కారం అవుతాయి మున్సిపాలిటీలకు ఆదాయం కూడా వస్తుంది. రాష్ట్ర పురపాలక శాఖ క్యూఆర్ కోడ్ సదుపాయం కల్పించింది. 2020 ఆగస్టు 26 వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రుసుము 1000 రూపాయలు చెల్లించిన వారు క్యూఆర్ కోడ్ ద్వారా రుసుము చెల్లించవచ్చు. కోడు లింకు ఓపెన్ చేయగానే లబ్ధిదారుడి మొబైల్ ఫోన్కు ఓటిపి వస్తుంది. ఓటిపిని నిర్ధారణ చేసిన తర్వాత ఫీజు వివరాలు లింకులో కనిపిస్తాయి. లింకు ద్వారా డెబిట్ క్రెడిట్ నెట్ బ్యాంకింగ్ ఈ పేమెంట్ ద్వారా లేదా ఆర్టిజిఎస్ ద్వారా 25!! మినహాయింపు ఫోను మిగిలినవి చెల్లించవచ్చు. ఈ అవకాశాన్ని దరఖాసుదారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ శాఖ అధికారులు కోరుతున్నారు. దరఖాస్తుదారులు స్థలాలకు సంబంధించిన రుసుము కార్యాలయాలకు రాకుండా ఇంటి వద్ద నుంచే చెల్లించవచ్చు అంటున్నారు. ప్రస్తుతము ప్రభుత్వము ఈనెల 31 వరకు అవకాశం కల్పించడంతో దరఖాస్తుదారులు స్థలాలను క్రమబద్ధీకరణ చేసుకుంటే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావు. సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇది ఇలా ఉండగా పురపాలక సంఘాల పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పనుల చెల్లింపు విషయంలో నిరక్ష్యంల్ల చేస్తుండడంతో నోటీసులు జారీ చేసి శాఖపరమైన చర్యలు చేపట్టారు. అనుమతుల ప్రకారమే గృహాల నిర్మాణము చేపట్టాలని ఆదేశించారు. ఆయా పురపాలక సంఘాల్లో పన్నులు కూడా వసూలు చేస్తున్నారు. గృహాలకు సంబంధించి విస్తీర్ణము ప్లాట్ విస్తీర్ణము ఎంత మేర నిర్మించారు ఖాళీ స్థలం ఎంత ఉంది యజమాని పేరు ఇంటి నెంబర్ కాలనీ పేరు తదితర వివరాలను నమోదు చేస్తున్నారు. వివరాలను సిడిఎంఏ లాగిన్ లో వెళ్లి అక్కడి నుంచి కమిషనర్ పరిశీలన పూర్తికాగానే కొత్త పన్నులు వసూలు చేయనున్నారు. ఆస్తి పన్ను సవరణకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. పురపాలక సంఘాల పరిధిలో కొందరు ఒక ఇంటి అనుమతి తీసుకొని పైన రెండు మూడు అంతస్తులు నిర్మిస్తుండడంతో పన్నులు చెల్లించకుండా ఎగనామం పెడుతున్నారు. పురపాలక సంఘాల ఆదాయానికి గండి పడుతుంది. ఈ విధంగా ఎన్ని గృహాలు ఉన్నాయో విచారణ చేస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం భువన్ యాప్ ద్వారా గృహాలను గుర్తించారు. రికార్డుల్లో ఉన్న వివరాలతో క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు సరితూగడం లేదు. ఈ నేపథ్యంలో అధికారులు వాటిపై ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా ఒక ఇంటికి మాత్రమే అనుమతి తీసుకొని ఆ తర్వాత అంతస్తుల నిర్మాణము చేపట్టిన వారి విషయంలో కఠినంగా వ్యవహరించనున్నారు. రికార్డుల్లో లేని వాటికి సంబంధించి పనులు నమోదు చేస్తారు. ఏది ఏమైనాప్పటికీ పురపాలక సంఘాల్లో పెండింగ్లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారము ఒకవైపు అక్రమ నిర్మాణాలపై మరోవైపు పురపాలక సంఘ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

# ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డేను నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో షెడ్యూల్ కులాలు, తెగల వారిపై దాడులకు సంబంధించిన కేసులు, భూములకు సంబంధించిన సమస్యల పై సమీక్ష నిర్వహించారు. అంతేకాక షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి సంబంధించిన సమస్యలపై ఆయా సంఘాల ప్రతినిధులు తెలిపిన వివరాలను సావధానంగా విన్నారు. దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఎస్సీ ,ఎస్టీల భూములకు సంబంధించి (9) కేసులు పెండింగ్ లో ఉన్నాయని ,ఈ కేసులకు సంబంధించి మార్చి 31 లోగా నివేదికలు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని ఆదేశించారు .అలాగే జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై దాడులకు సంబంధించి( 17 )కేసులు పెండింగ్ లో ఉన్నాయని వీటికి సంబంధించిన నివేదికలు పంపించాలని కోరగా, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ 12 కేసులకు ఇదివరకు నివేదికలు పంపించామని ,5 కేసులకు సంబంధించి నివేదికలు పెండింగ్ లో ఉన్నాయని, కమిషన్ ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయంలో నివేదికలు పంపిస్తామన్నారు 37 కేసులలో చార్జి సీటు ఇంకా దాఖలు చేయలేదని చార్జెస్ షీట్ సకాలంలో దాఖలు చేయకపోతే లబ్ధిదారులు నష్టపోవాల్సి వస్తుందని, అందువల్ల ఎస్సీ ,ఎస్టీలపై దాడులు జరిగిన కేసులలో తక్షణమే చార్జి సీట్లు దాఖలు చేయాలని చైర్మన్ ఆదేశించారు .ఎస్సీ ,ఎస్టీలకు ఇచ్చే పరిహారం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. జిల్లాలో కొన్ని ప్రాంతాలలో దేవాలయ ప్రవేశం ,అంటరానితనం, ఎస్సీ ,ఎస్టీలపై దాడుల వంటి తమ దృష్టికి వచ్చాయని ,వీటన్నిటి నివారణకు గాను ప్రతి నెల చివరన గ్రామాలలో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, ఇందుకుగాను సంబంధిత సబ్ ఇన్స్పెక్టర్లు, తహసిల్దారులు సంవత్సరానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, ఏ నెలలో, ఏ గ్రామంలో సివిల్ రైట్స్ డే చేసే విషయాలను స్పష్టంగా తెలియజేయాలని, సివిల్ రైట్స్ డే లను మొక్కుబడిగా కాకుండా గ్రామం మధ్యలో నిర్వహించి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మినిట్స్ రికార్డ్ చేయాలని చెప్పారు.అలాగే జిల్లా స్థాయి ఎస్ సి,ఎస్ టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నిర్వహించే విషయాన్ని వారం రోజుల ముందే కమిషన్ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తాను కానీ, లేదా సభ్యులు కానీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీల సమావేశాలకు హాజరవుతామని స్పష్టం చేశారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ఏర్పాటులో ఎస్సీ ,ఎస్టీలను ప్రోత్సహించాలని, ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ అమలు విషయంలో ఎవరైనా లక్ష్మణ రేఖ దాటినట్లయితే చర్యలు తప్పవని, ఎంపీ నిధులు,సి డి పి తదితర అన్ని నిధులలో ఎస్సీ, ఎస్టీలకు దక్కాల్సిన వాటాను తప్పనిసరిగా అందేలా చూడాలని, ఎస్సీ ,ఎస్టీల నిధులు ఇతర పనులకు వాడినట్లయితే కమిషన్ తరపున చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బిల పనుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీకి సంబంధించిన నిధుల వినియోగంలో తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీల టు చెందాల్సిన నిధులు వారికే వినియోగించాలని ,మార్చి 31 లోగా ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనులను వేగవంతం చేసి ఎస్సీ, ఎస్టీలు లబ్ధి పొందేలా చూడాలన్నారు. వివిధ శాఖలలో ఎస్సీ ,ఎస్టీల ప్రమోషన్ల విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ లపై దాడులకు సంబంధించిన కేసుల వివరాలను కూలంకషంగా వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఎస్సీ, ఎస్టీలపై దాడులకు సంబంధించిన వివరాలను తెలియజేసారు. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి, పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు జిల్లాలో ఎస్ సి విద్యార్థులకు అమలు చేస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ పాఠశాలలు, డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పై వివరించగా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ గిరిజనులకు సంబంధించిన పాఠశాలలు, ప్రీ,పోస్ట్, మెట్రిక్ పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు,గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై తెలియజేశారు. రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ మాట్లాడుతూ జిల్లాలో 200 పైగా కులాంతర వివాహాలు జరిగాయని , కులాంతర వివాహం చేసుకున్న వారికి నిధులు కేటించాల్సి ఉందని, ఇటీవల ప్రణయ్ హత్య కేసులో వాదించిన అడ్వకేట్ దర్శనం నరసింహ కు శాశ్వతంగా గార్డును కేటాయించాలని, ఎస్సీ ,ఎస్టీ జూనియర్ అడ్వకేట్ లకు ఉపకార వేతనాలు కల్పించాలని, మున్సిపల్ స్టాండింగ్ కమిటీలో ఎస్సీ, ఎస్టీల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో బాధితులకు సరైన న్యాయం చేయాలని, దాడుల కేసులో నష్టపరిహారంతోపాటు, సరైన విచారణ జరిపించి శిక్ష పడేలా చూడాలని కోరారు. మరో సభ్యులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీలకు కేటాయిస్తున్న నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని, అలాగే ప్రమోషన్లలో రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని కోరారు. దలిత సంఘం ప్రతినిధి నాగార్జున మాట్లాడుతూ అంబేద్కర్ భవనాల నిర్మాణం ,ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల సద్వినియోగం, ప్రమోషన్లలో ఆర్ ఓ ఆర్ అమలు,కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహకం, తదితర అంశాలపై మాట్లాడారు. లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు సక్రు నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన వైటీసీ కేంద్రాలను పున ప్రారంభించాలని, హాస్టల్లో మెనూ తప్పనిసరిగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, మాడానిధులు మంజూరు చేయాలని కోరారు ఈ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఎసిపి మోనిక, ఆర్డీవోలు, డిఎస్పీలు, జిల్లా అధికారులు , ఎస్సీ ఎస్టీ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్ సంబంధించిన అఖిల తదితరులు హాజరయ్యారు. ఆనంతరం ప్రణయ్ హత్య కేసులో వాదనలను వినిపించి దోషులకు పడేలా చేసిన అడ్వకేట్ దర్శనం నర్సింహను ఈ సందర్భంగా చైర్మన్,సభ్యులు,జిల్లా కలెక్టర్,ఎస్ పి లను సన్మానించారు

# ఎల్‌ఆర్‌ఎస్ పై 25శాతం రిబేటు

(మొదటి పేజీ తరువాయి..)

కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ పై లైసెన్స్ టెక్నికల్ ప్లానర్లు, లే ఔట్ ఓనర్లు, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ రైటర్లతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ పై 25 శాతం రిబేటు ప్రకటించడం ప్రజలకు గొప్ప అవకా శం అని,ఇది తిరిగి రాదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు స్పష్టం చేయాలని చెప్పారు. ఎల్ ఆర్ ఎస్ కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వెంటనే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. ఎల్ ఆర్ ఎస్ పై విస్తృతంగా ప్రచారం చేయాలని, ఫ్లెక్సీ బ్యానర్లు, ప్రకటన ఇవ్వాలని ఆమె సూచించారు. గతంలో నల్గొండ జిల్లాలో ఎల్‌ఆర్‌ఎస్ పెద్ద ఎత్తున చేయడం జరిగిందని, ఇప్పుడు కూడా ఎల్ ఆర్ ఎస్ నిర్దేశించిన సమయంలో గా విజయవంతంగా పూర్తి చేయాలని, ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకొని పారదర్శకంగా శాస్త్రయుక్తంగా చేపట్టాలని ఆమె తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముజాబ్ అహ్మద్ ఉన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

గరిడేపల్లి పోలీసులు డిటెక్ట్ చేసిన 6 కేసులు మరియు హుజూర్ నగర్ పోలీసులు డిటెక్ట్ చేసిన 1 కేసు మొత్తం 07 దొంగతనం కేస్ లలో సుమారుగా 5 లక్షల విలువగల 09 తులాల బంగారం ఆభరణాలు మరియు రూ.1,01,000/ నగదు సీజ్ చేసి నలుగురు దొంగలను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం లోఅధనపు ఎస్పి నాగేశ్వరావు, డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, సి చరమంధ రాజు లతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను జిల్లా ఎస్పీ నరసింహ మంగళవారం వెల్లడించారు.కోదాడ డివిజన్ పరిధిలో గత నెలలో జరిగిన వరస దొంగతానాలపై అందుబాటులో ఉన్న సాంకేతిక ఆధారాలు, వనరుల సమాచారంతో అధికారుల పర్యవేక్షణలో హుజూర్నగర్ సర్కిల్ సీఐ చరమంద రాజు, గరిడేపల్లి ఎస్సై నరేష్, హుజూర్నగర్ ఎస్ఐ ముత్తయ్య, నేరేడుచర్ల ఎస్సై రవీందర్, టెక్నికల్ టీం పోలీస్ సిబ్బంది బాగా పనిచేసే దొంగలను పట్టుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గరిడేపల్లి పి యస్ పరిధిలో రెండు పగటి పూట, ఒకటి రాత్రి పూట దొంగతనం కేసు, పాలకవీడు లో రెండు పగటి పూట దొంగతనం కేసు, నేరేడుచర్ల పి యస్ పరిధిలో ఒక పగటి పూట దొంగతనం కేసు లను ఛేదించిన గరిడేపల్లి పోలీసులు. 21 ఫిబ్రవరి 2025 గరిడేపల్లి మండలం, నేరేడుచర్ల, పాలకవీడు మండలంలలో దొంగతనాలకు పాల్పడడం జరిగింది. దొంగిలించిన కొంత బంగారం మరియు డబ్బులను గుంటూర్ కు చెందిన చింత నాగేశ్వరావుకు బంగారం కుదువ పెట్టమని ఇవ్వడం జరిగింది. ఇట్టి వ్యక్తులపై గరిడేపల్లి పి యస్ పరిధిలో మూడు కేస్ లు, నేరేడుచర్ల పి యస్ పరిధిలో ఒక కేస్, పాలకవీడు పి యస్ పరిధిలో రెండు కేస్ లు నమోదు కావడం జరిగింది. ఏ 1, ఏ 2 వద్ద ఉన్న బంగారం తాకట్టు పెట్టడానికి పల్సర్ బైక్ పై వెళుతుండగా పట్టుకోవడం జరిగినది వారి నుండి దొంగతానానికి ఉపయోగించే ఇనుప రాడ్డు, గ్లౌస్‌లు, తప్పుడు నెంబర్ ప్లేట్, కలిగి ఉండగా అనుమానంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగింది తదుపరి వారి ఒప్పుకోలు అనంతరం రిసీవర్ చింత నాగేశ్వరావు ను గుంటూర్ లో పట్టుబడి చేసి వారి నుండి మొత్తం మూడు సెల్ ఫోన్ లు పైన తెల్పబడిన సొత్తుకు సంబందించి సుమారు 7.3 తులాల బంగారం రూ .87,000/ రూపాయల నగదు ను పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకుని మొత్తం ఆరు కేస్‌లలో రిమాండ్‌కు తరలించడం జరుగుతుంది. ప్రధాన నిందితుడు చల్లా సురేష్, పై రెండు తెలుగు రాష్ట్రాలలో మొత్తం 64 కేస్ లు (గుంటూర్ జిల్లా, బాపట్ల జిల్లా, నరసరావుపేట జిల్లా, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ పట్టణం, తూర్పు గోదావరి జిల్లా, నెల్లూరు జిల్లా, ప్రకాశం జిల్లా, ఖమ్మం జిల్లా, నిర్మల్ జిల్లా, సూర్యపేట జిల్లాలలో నమోదు అయ్యి ఉన్నవి. చిల్లర సురేశ్ గతంలో గుంటూరు జిల్లా పిడుగురాళ్ల, లాలపేట్, కొత్తపేట్ పోలీసు స్టేషన్ లలో నమోదైన 6 కేసుల్లో జైలుకు వెళ్ళినాడు.హుజూర్ నగర్ పట్టణానికి చెందిన బోజనపల్లి నాగేశ్వరరావు తన కుమార్తె వివాహ నిమిత్తం హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మహమ్మద్ షబ్బు కు మండపం కట్టమని కోరగా, షబ్బు దగ్గర పనిచేసే భీమిశెట్టి ప్రదీప్ ఫ్లవర్ డెకరేషన్ చేస్తూ ఈనెల 7 న రాత్రి బీరువా పగలగొట్టి అందులో 17 గ్రాముల బంగారం చైన్ మరియు 14 వేల నగదు దొంగలించుకెళ్ళినాడు అని అనుమానం వ్యక్త పరుస్తూ పిర్యాధు ఇవ్వగా, అట్టి పిర్యాధుపై కేసు నమోదు పరిచి, మంగళవారం నమ్మదగిన సమాచారం మేరకు ప్రదీప్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకోగా, అతనిని నుండి 17 గ్రాముల బంగారం చైన్ 14 వేల నగదు రికవరీ చేయడం జరిగింది. గరిడేపల్లి పోలీసులు డిటెక్ట్ చేసిన 6 కేసులు మరియు హుజూర్ నగర్ పోలీసులు డిటెక్ట్ చేసిన 1 కేసు మొత్తం 07 దొంగతనం కేస్ లలో సుమారుగా 5 లక్షల విలువగల 09 తులాల బంగారం ఆభరణాలు రూ.1,01, 000 నగదు, 3 సెల్ ఫోన్స్, 1 బైక్ సీజ్ చేసి నలుగురు దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుంది. వరుస దొంగతలతో హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన ఇట్టి దొంగలను పట్టుకోవడానికి ఎస్ డి పి ఓ కోదాడ శ్రీధర్ రెడ్డి పర్యవేక్షణలో స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి హుజూర్ నగర్ సిఐజి చరమంద రాజు ఆద్వర్యంలో, కేసును ఛేదించిన గరిడేపల్లి యస్ ఐ సిహెచ్.నరేశ్ గారిని, యస్ ఐ హుజూర్ నగర్ ముత్తయ్య, ఐడి పార్టీ సిబ్బంది రామారావు, నాగరాజు, శ0భయ్య, డ్రైవరు నాగరాజు ను ఎస్పీ అభినంధించారు.

# యాదగిరిగుట్టలో దారుణం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

రాను రాను మానవీయ విలువలు మంట కలిసిపోతున్నాయి. ప్రేమ, జాలి, దయ, కరుణ వంటి మనోభావాలు తొలగి మనుషులు పశువులా కంటే క్రూరంగా తయారువుతున్నారడానికి ఇంతకన్నా సాక్ష్యం అవసరం లేదనడానికి యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో దారుణం ఒక ఉదాహరణ. అప్పుడే పుట్టిన ఆడబిడ్డకు నూరేళ్లు నిండిపోయాయి. ఆడపిల్ల పుట్టిందనే కోపంతో తల్లిదండ్రులు ఈ దారుణానికి ఒడిగట్టారా..? మరేవరైనా కక్ష్యాపూరితంగా ఈ పాపానికి పూనుకున్నారో తెలియదు. కానీ ఆడపిల్ల అయిన పసికందు పాలిట యముళ్ళు అయ్యారు. మరీ దారుణమైన ఘటన ఏమిటంటే ఆ శిశువు మృతదేహం డంపింగ్ ఏరియాలో దర్శనమివ్వడమే. ఇది చూసిన స్థానికులు తీవ్ర ఆశ్యర్చానికి గురై విచారం వ్యక్తంచేశారు. వివరాలలోకి వెళితే.. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరి పల్లి పాలిటెక్నిక్ కాలేజీ సమీపంలో డంపింగ్ ఏరియాలో నవజాత శిశువు ఆడపిల్ల మృతదేహం లభ్యమైంది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన చేరుకున్న చేరుకున్నయాదగిరిగుట్ట సిఐ రమేష్ దర్యాప్తు చేపట్టారు. సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరి పల్లి పాలిటెక్నిక్ కాలేజీ సమీపంలో డంపింగ్ ఏరియాలో నవ జాత శిశువు సుమారు రోజు నిండిన ఆడపిల్ల మృతదేహం గుర్తించినట్లుగా తెలి పారు. మృతదేహంపై ఎలాంటి గాయాలు లేవని పేర్కొన్నారు. సమీపంలో ఉన్న ఆస్పత్రులలో విచారించి ఈ సంఘటన కారణమైన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగం గురించి భర్త ను హత్య చేసిన భార్య



**భార్యను అరెస్టు చేసిన వన్ టౌన్ పోలీస్‌లు**

**నల్గొండ .ప్రభాతవార్త. మార్చి ॥** కేసు యొక్క వివరములు ఫిబ్రవరి 25 . 20 25 రోజున ఉదయం 10 గంటలకు ఫిర్యాదురాలు అయిన అహ్మదీ బేగం నివాసం పాతబస్తీ నల్లగొండ పిఎస్ కు వచ్చి తన ఐదవ కుమారుడైన మహమ్మద్ ఖలీల్ హుస్సేన్ వయసు 44 సంవత్సరాలు వృత్తి చర్లగౌరారం జడ్పీహెచ్ఎస్ అటెండర్ నివాసము ఉస్మాన్పుర నల్లగొండ అనుమానాస్పదంగా చనిపోయినాడని ఇతనికి మరణము లో అతని భార్య పై అనుమానం ఉన్నదని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన చేయనైనది. పరిశోధనలో భాగంగా వి శంకర్ శ్రీ। నల్లగొండ వన్ టౌన్ పరిశోధన చేపట్టి అదే రోజు శవం పై పంచనామా జరిపి పోస్టుమార్టం జరిపించనైనది తేదీ 7 .3 .2025 రోజున పోస్టుమార్టం జరిపిన మెడికల్ ఆఫీసర్ తన నివేదికలో మృతుడి మరణము సాధారణ మైనది కాదని తలపై మారణాయుదముతో కొట్టుట ద్వారా కలిగిన గాయానికి మరియు ముక్కు మూతి బలవంతంగా మూసి తద్వారా ఊపిరాడకుండా చేయుట వలన చనిపోయినట్లు ఉన్నందని ఇచ్చిన నువేదిక ద్వారా ఇట్టి కేసు ను కేసును హత్య కేసుగా భావించి శ్రీ ఏ రాజశేఖర్ రెడ్డి ఇన్స్పెక్టర్ కేసును పరిశోధన జరిపి ఈరోజు తేదీ 11. 3 .2025 ఉదయం మృతుడి భార్య అయిన అక్సర్ జహ వయసు 40 సంవత్సరాలు ను అదుపులోనికి తీసుకుని విచారించగా 2007 సంవత్సరములు మృతునితో తనకు వివాహం జరిగి ముగ్గురు పిల్లలు కలిగిన తర్వాత తరుచులు చిత్రహింసలు పెట్టుచుండగా అట్టి బాధలకు మృతుడు మతిస్థిమితం కోల్పోవడం వలన మృతుడిని మానసిక వైద్యుని వద్ద చికిత్స చేయించుచు ఎక్కువ మోతాదులో మందులు వేస్తూ కొట్టుట వలన గతంలో నల్గొండ 1గ్ని పీఎస్ లో మృతుని భార్య అత్త మరియు మరదళ్ల మీద కేసు నమోదు అయినది. అయినప్పటికీ గత 6 నెలల నుండి నుండి తన భర్త చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగమును తనకు గాని లేదా తన పిల్లలకు గాని పొందాలని నిర్ణయించుకొని ప్రతిరోజు మృతుడిని కొట్టుచు వేధించుచు తేదీ 22 .2. 2025 ఉదయము ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఖురాన్ పుస్తకము పెట్టు స్టాండ్ తో మృతునితలపై గట్టిగా కొట్టి మరియు ఇంట్లో ఉన్న కర్రతో కాళ్లపై చేతులపై కొట్టడం వలన మృతుడు అచేతనంగా పడిపోగా ఈ విషయం తెలిసిన మృతుని అన్నదమ్ములు వెళ్లి అడగగా తనే కొట్టినట్టు ఒప్పుకొని ఏం చేసుకుంటారో చేసుకోమని చెప్పినది మరుసటి రోజు అనగా తేదీ 24. 2. 2025 రాత్రి తన భర్త అనారోగ్యంతో పడి పోయినాడని చెప్పుచు అందరిని నమ్మించుటకు ఆటోలో గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకువెళ్లి ఎలాంటి ట్రీట్మెంట్ ఇప్పించకుండా తిరిగి ఇంటికి తీసుకెళ్ళింది మరియు అదే రోజు రాత్రి తన భర్త ఇంట్లోనే చనిపోగా హార్ట్ ప్రాబ్లం ఉన్నదని చెప్పి నవ్య హాస్పిటల్ కు తీసుకుపోగా అప్పటికే చనిపోయినదని డాక్టర్లు చెప్పినారని శవాన్ని తన ఇంటికి తీసుకొని వెళ్ళినది. నేరస్తురాలని జ్యుడీషియల్ గా స్టడీ గురించి కోర్ట్ వారి ముందు అదురుపరచనైనది

# మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుచున్న దొంగ అరెస్టు

**మూడు లక్షల విలువైన (04) మోటార్ సైకిల్లు (2) గ్యాస్ స్టవ్ లు స్వాధీనం చేసుకున్న టూ టౌన్ సిఐ రాఘవరావు**

***నల్గొండ ప్రభాతవార్త మార్చి 11***



గత కొద్ది రోజుల నుండి నల్లగొండ ఒకటవ మరియు రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో మోటార్ సైకిళ్ళు దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్థున్ని అరెస్టు చేసి అతని వద్ధ నుండి వద్ద నుండి రూ.3 లక్షల విలువైన (04)మోటార్ సైకిల్లు (2) గ్యాస్ స్టవ్ లు స్వాధీనము చేసుకున్నారు. పెరిక కిరణ్ శీ/ం రవి, వయస్సు.25 సంవత్సరములు, కులము.శిది (మాదిగ), వృత్తి.కాటరింగ్ పని శి/ం హౌసింగ్ బోర్డు కాలనీ, విటి కాలేజీ ప్రక్కన, నల్లగొండ. నేరస్థుడు పెరిక కిరణ్ శీ/ం రవి, వయస్సు.25 సంవత్సరములు. ఇతడు 2016 సంవత్సరంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కాలేజీ నల్లగొండ నంధు లీలిగి పూర్తి చేసినాడు. ఇతనికి 2018 సంవత్సరం లో నల్లగొండ లోని బోయవాడ కు చెందిన గణపతి కూతురు రమ్య తో వివాహము జరిగినది. అతనికి ఇద్దరు కొడుకులు సంతానం. నేరస్థుడు కాటరింగ్ పని చేస్తాడు. గత కొద్ది కాలము నుండి నేరస్థుడు త్రాగుడుకు అలవాటు పడతాము వలన అతనికి త్రాగడానికి డబ్బులు లేక పోవడము వలన ఏవైనా ధోంగతనాలు చేయాలని నిర్ణయించుకుని మోటార్ సైకిల్ ధోంగతనాలు చేస్తే వాటిని అమ్ముకుని డబ్బులు సంపాదించ వచ్చని నిర్ణయించుకుని నల్లగొండ ఒన్ టౌన్ మరియు టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో (04) మోటార్ సైకిళ్ళు ధోంగతనానికి పాల్పడినాడు. అధే విధంగా నేరస్థుడు శివాజినగర్, నల్లగొండ నంధు పగటి వేల ఒక ఇంటికి తాళము పగలగొట్టి అట్టి ఇంటిలో ఉన్న (02) గ్యాస్ స్టవ్ లు ధోంగతనము చేసినాడు.

ఈ రోజు అనగా తేదీ:11032025 ఉధయము 07.00 గంటలకు పానగల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ వద్ధ వాహనాలు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా నేరస్థుడు నల్లగొండ ॥ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ధోంగిలించిన మోటార్ సైకిల్ మీధ అతడు శివాజినగర్ లో ధోంగిలించిన (02) గ్యాస్ స్టవ్ లు మోటార్ సైకిల్ మీధ పెట్టుకునివెల్లుచూ అనుమానాస్పదం గా కనిపించడం తో వాహనాలు తనిఖీ చేస్తున్న టూ టౌన్ ఎస్ఐ స్త్రైదులు మరియు వారి సిబ్బంధి నేరస్థున్ని పట్టుబడి చేసి (04)మోటార్ సైకిల్లు (2) గ్యాస్ స్టవ్ లు స్వాధీనము చేసుకున్నారు.ఇట్టి కేసును నల్గొండ దిఖిశి, రీ. శివరాం రెడ్డి గారి పర్యవేక్షణలో నల్లగొండ టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శీ.రాఘవ రావు ఆద్వర్యంలో టూ టౌన్ స్త్రైదులు మరియు సిబ్బంధి శంకర్, బాలకోటి ఇట్టి నేరస్థున్ని పట్టుబడి చేసి (04) మోటార్ సైకిళ్ళు , (02) గ్యాస్ స్టవ్ లు రికవరీ చేసినారు. ఇట్టి నేరస్థున్ని పట్టుబడి చేసిన నల్గొండ ॥ టౌన్ యస్. ఐ స్త్రైదులు మరియు వారి సిబ్బంది శంకర్, బాలకోటి లను జిల్లా శీ.శి మరియు దిఖిశి మరియు ది। లను అభినందించనైనది.

# నేరాలు-దారుణాలు

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత,

### కేసులు నమోదు..



**నూతనకల్.. మార్చి ॥ ప్రభాత వార్త..** రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను, రెండు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మహేంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికుల అవసరాలకు కావలసిన ఇసుకను పొందడానికి సాండ్ టాక్సీ ని ప్రవేశపెట్టి మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామంలో ఇసుక రీచ్ ను నిర్వహిస్తున్నామని, ఇసుక కావలసినవారు మన ఇసుక మన వాహనం వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకుని ఇసుక పొందాలని ప్రజలకు సూచించారు. తగినటువంటి ధరకే అనుకున్న సమయానికి ఇసుక రవాణా చేయబడుతుందని తెలిపారు. బుక్ చేయకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్I విజయం సాధించిన కీర్తనకు సన్మానం

*హాలియా, ప్రభాత వార్త, మార్చి 11:*



సోమవారం విడుదల అయిన గ్రూప్ 1 ఫలితాలలో 462.5 మార్కులతో విజయం సాధించిన అనుముల మండలం మాజీ ఎంపీపీ అల్లి నాగమణి పెద్దిరాజు గ కుమార్తె కీర్తన యాదవ్ ను హాలియా పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు కీర్తనను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో చింతల వెంకటేశ్వర్లు యాదవ్, గౌని రాజా రమేష్ యాదవ్, నడ్డి రామచంద్ర యాదవ్, చిలకల కాశీ యాదవ్, కట్టబోయిన సైదులు యాదవ్, బూడిద గోవిందు యాదవ్, నడ్డి బాలరాజు యాదవ్, సంద్రాల కొండలు యాదవ్, నల్లబోతు వెంకన్న యాదవ్, గంధం రామన్న యాదవ్, బోలిగొర్ల శ్రీనివాస్ యాదవ్, తొడెందల రాజశేఖర్ యాదవ్, సాక్షి శ్రీనివాస్ యాదవ్, మేకల వెంకన్న యాదవ్ , పొదిలి మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో నిందితుల అరెస్టు

**గంజాయి, సెల్ ఫోన్లు స్వాధీనం**

**కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ నరసింహ**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** గంజాయి రవాణా వినియోగం కేసులో ఐదుగురు నిందితులను కోదాడ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. కేసుకు సంబంధించి వివరాలు జిల్లా ఎస్పీ కె. నరసింహ సోమవారము అధనపు ఎస్పీ నాగేశ్వరావు, కోదాడ డివిజన్ దిఖిశి శ్రీధర్ రెడ్డి, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ రాము తో కలిసి మీడియా సమావేశం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసి కేసు వివరాలు వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రా కృష్ణ జిల్లాకు చెందిన తి1 నింధితుడు మల్లెడ వెంకట వంశీ మరియు తి2 గోకులముడి ఆనంద్ అనే వ్యక్తులు ఆంధ్ర, ఒరిస్సా బార్డర్ నుంచి గంజాయిని తక్కువకు తీసుకువచ్చి చిన్న చిన్న పాకెట్ లు చేసి ఈ పాకెట్లను హైదరాబాద్ లో గంజాయి అలవాటు ఉన్న వారికి అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిశ్చయించుకుని విగిళి కృష్ణ జిల్లా పెనమూరు మండలానికి చెందిన తి3 నింధితుడు చొరగుడి తేజ తో కలిసి విజయవాడ నుండి హైదరాబాద్ కు బస్ లో వెళ్తూ మార్గ మధ్యలో అనగా కోదాడ శివారులోని ఉన్న దుర్గాపురం శ్రీ రోడ్ వద్ద బస్ దిగి రోడ్ ప్రకన ఉన్న మామిడి తోట లోకి సంపత్, హేమన్ నర్సింహా సాయి, కృష్ణ చైతన్య, భాస్కర్ లతో కలిసి వెళ్ళి వారికి గంజాయి త్రాగడానికి ఇస్తుండగా నమ్మదగిన సమాచారంతో కోదాడ టౌన్ ఎస్ఐ సైదులు వారిని పట్టుకున్నారు. ఇట్టి కేసులో తి1 మల్లెడ వెంకట వంశీ మరియు తి2 గోకులముడి ఆనంద్ అనే వ్యక్తులు పరారీలో ఉన్నారు అని ఎస్పీ తెలిపారు. చోరగుడి తేజ, ఉమ్మడిశెట్టి సంపత్ కుమార్, పాలపర్తి కృష్ణ చైతన్య, కాజా నాగ వీర భాస్కరరావు, ఈడే హే నరసింహ సాయి నిందితులను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. పరారీలో ఉన్న ఇద్దరు నింధితులను పట్టుకోవడానికి పోలీస్ తీమ్సు ఏర్పాటు చేశామని ఎస్పీ గారు అన్నారు. గంజాయి విలువ 1,00,000/ మరియు ఐదు సెల్ ఫోన్ల విలువ సుమారు 60,000/ మొత్తం విలువ 1,60,000/ రూపాయలు ఉంటుందని అంచనా వేయడం జరిగింది. గంజాయి సంబంధించిన కేసుల్లో నిందితులు అలవాటుగా ఇలాంటి నేరాలకు పాల్పడితే సామాజిక రక్షణలో భాగంగా శిదీ యాక్ట్ నమోదు చేసి ఎక్కువరోజులు జైలులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం అని ఎస్పి తెలిపినారు. గంజాయి సరఫరా చేసిన వినియోగించిన అది చట్టపరమైన నేరము, దీనికి సంభందించి పౌరులు, ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలి డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు తెలుపవచ్చు, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పి అన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం జిల్లా పోలీస్ శాఖ ప్రజలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అలాగే విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాము గంజాయి నిర్మూలనలో ప్రజలు పౌరులు అందరూ భాగస్వామ్యం కావాలని పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. సదరు నేరస్థున్ని పట్టుబడి చేసిన దాంట్లో కోదాడ టౌన్ ఎస్ఐ ఎస్.కె సైదులు, శ్రీ లింగయ్య, హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాస్, వి.రామ రావు, కానిస్టేబుల్స్ సతీష్ నాయుడు, యెల్లారెడ్డి , యస్.కె ఫరీద్, శివ కుమార్ మరియు నాగేంద్ర బాబు, పర్యవేక్షణ చేసిన సిఐ టి.రాముని పోలీస్ అధికారులను ఎస్పీ అబినందించినారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి



మునగాల మార్చి 11 ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఎంఈఓ పిడతల.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొక్కిరేణి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం లో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష ్య సాధన తో ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలన్నారు. ఒకరోజు ఉపాధ్యాయ పాత్ర పోషించడం విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడుతుందన్నారు. ఉపాధ్యాయుడు వృత్తిలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు స్వయంగా విద్యార్థులకు తెలుస్తాయన్నారు.విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక, నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు, నిర్వహణ, పరిపాలన సమర్థ్యాలను, బోధన అభిరుచులను పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ దీక్ష పోస్టర్లు ఆవిష్కం



నడిగూడెం, మార్చి 11, ప్రభాతవార్త

:నడిగూడెం మండల కేంద్రంలో స్వేరోస్ జిల్లా జనరల్ సెక్రెటరీ చెడపంగు నాగార్జున ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి భీమ్ దీక్ష పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భీమ్ దీక్ష ఈనెల 15వ తేదీ నుండి ఏప్రిల్ 14 వరకు నేలకొండపల్లి దగ్గర బౌద్ధ క్షేత్రం వద్ద కొనసాగి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు ముగుస్తుందని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో స్వేరోస్ నాయకులు పందిటి క్రాంతికుమార్, పాతకోట్ల శ్రీనివాస్,గంటెపంగు నాగార్జున, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు గంటెపంగు నాగరాజు,దున్నా ప్రమోద్,పాతకోట్ల ఆకాష్, అశోక్ పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం



చిలుకూరు మార్చి 11 ప్రభాతవార్త.

చిలుకూరు మండల కేంద్రంలోని కాలువ ఒడ్డున ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి మంగళవారం మాదిరిగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు చిలుకూరు గ్రామానికి చెందిన కస్తూరి సత్యనారాయణ దంపతులు అన్నదాన దాతలు దాతలుగా ఉండి లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వారి వారసులకు అక్షరాభ్యాసం చేయించారు ఈ కార్యక్రమంలో అర్చకులు చించ పట్టణం రజినీకాంత్ ఆచార్య దేవాలయ చైర్మన్ గుడారు వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు కట్టే కోళ్ల చంద్రయ్య మాదారపు లక్ష్మయ్య కొడారు శ్రీనివాసరావు భద్రయ్య రోజా భవాని తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ అమలు చేయాలి

నడిగూడెం, మార్చి 11, ప్రభాతవార్త:



వచ్చే ఖరీఫ్ సీజన్ నుండి తెలంగాణా రాష్ట్రం లో ప్రకృతి వ్యవసాయం పై ప్రత్యేక ప్రాజెక్ట్ అమలు చేయాలని నడిగూడెం కు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య (గోపి ) మంగళవారం తెలంగాణా రాష్ట్ర అగ్రికల్చర్ మరియు ఫార్మర్స్ వెల్ఫేర్ కమీషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి కి లేఖ రాశారు. రోజు రోజు కు వ్యవసాయం లో రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం పెరుగుతుండడంతో నేల సారం దెబ్బ తింటున్నదని, దీంతో రైతులకు పెట్టుబడులు బాగా పెరుగుతున్నాయని, దీనిని తట్టుకోలేక రైతులు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని, ముఖ్యంగా జబ్బుల పాలవుతున్నారు. గత 60 ఏళ్లుగా మనం విషంతో కూడిన ఆహారం తింటుండంతో వయస్సుతో తేడా లేకుండా క్యాన్సర్ బారిన పడుతున్నామని మనతో పాటు మన భవిష్యత్ తరాలు కూడా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు కు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయం చేయించాలని, నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమని, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు చెప్పే వారు లేరని, ప్రత్యేక సిబ్బందిని నియమించి గ్రామ స్థాయి నుండి అవగాహన కల్పించాలని, సంవత్సరానికి కేవలం 100 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొదటి విడతగా 50 వేల మంది రైతులకు శిక్షణ ఇచ్చి ఈ ప్రాజెక్ట్ ప్రారంభించాలని లేఖలో పేర్కొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలించిన కార్యదర్శి శ్వేత



మునగాల మార్చి 11 ప్రభాతవార్త

మండల పరిధిలోనిబరకత్ గూడెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ కార్యదర్శి దేవరం.శ్వేత పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఉన్న రైతుల పనులు దరఖాస్తు చేసుకున్న వెంటనే నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతికూలికి పనులు కల్పించే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలన్నారు. వేసవి దృష్ట్యా టెంట్ సదుపాయంతో పాటు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మాస్టర్ రికార్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ సులోచన సురేష్ పవన్ వెంకటేశ్వర్లు ఉప్పమ్మ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ నాణ్యత పరిశీలన

మునగాల మార్చి 11 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ నమూనా ఇంటి, నాణ్యతను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కొప్పుల జైపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మునగాల మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఇందిరమ్మ నమూనా ఇంటిని, పరిశీలించి, నాణ్యత ప్రమాణాలతో ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. మంజూరైన వారు త్వరిత గతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల. కోటేశ్వరావు, ఉపాధ్యక్షులు సామేలు,ఈదరావు,నాయకులు ముస్కుల.సైదిరెడ్డి, పాషా, కిరణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## నష్టపరిహారం చెల్లించాలి



నడిగూడెం, మార్చి 11, ప్రభాతవార్త:

మండలం లోని కరివిరాల గ్రామంలో ఎండిపోయిన వరి పంటల పొలాలను ప్రజా సమస్యలపై సిపిఎం పోరు బాటలో భాగంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండిపోయిన వరి పొలానికి ఎకరానికి 30000 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు ఎస్కె మస్తాన్,శాఖకార్యదర్శి కేశగాని భద్రయ్యతో కలిసి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఎల్ 35 లిఫ్ట్ ద్వారా సాగునీరు రాకపోవడంతో పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన రైతులకు ఎకరాకు ముప్పై వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఎల్ 35 లిఫ్ట్ ద్వారా సంబంధిత అధికారులు నీళ్లు వెంటనే విడుదల చేయాలని అర్హత కలిగిన లిఫ్ట్ ఆపరేటర్లను అర్హత లేని వారిని లస్కర్లుగా పాతవారిని కొనసాగించాలని జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సర్వేలో భాగంగా ఉపాధి వ్యవసాయ కార్మికుల తో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు రామచంద్రారెడ్డి, గని, నరేష్, వీరబాబు, చంద్రం,రఫీ, వ్యవసాయ కార్మికులు ఎంకమ్మ, రాంబాయి,నాగమ్మ,పున్నమ్మ, లచ్చమ్మ,సక్కుబాయి, బొందమ్మ, బేగం తదితరులు పాల్గొన్నారు

## సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

, మార్చి 11, ప్రభాతవార్త:

సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు, పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లో ఇద్దరికీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఖరారు చేసి సామాజిక న్యాయానికి పెద్ద పీట వేసింది అన్నారు. యువ నాయకత్వానికి కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నడిగూడెం, మార్చి 11, ప్రభాతవార్త:

మండలం లోని రత్నవరం గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. డిఈఓ ఎంఈఓ, హెచ్. మ్ ఉపాధ్యాయులుగా పాత్రలను పోషించారు, విద్యార్థుల పాత్రలు ఆకట్టుకున్నాయి. చక్కగా విద్యా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ గా విఘ్నేష్, ఎంఈఓ గా మానస ప్రధానోపాధ్యాయులుగా ప్రణయ్ ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం పుల్లయ్య, ఉపాధ్యాయులు ఎం కరుణ, రాజశేఖర్, నర్మదా సిఆర్పి నందిగామ రామారావు అంగన్వాడి టీచర్ , ఆయాలు గ్రామస్తులు సర్వీస్ పర్సన్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

*వలిగొండ మార్చి 11 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని విద్యాధికారి సత్యనారాయణ ఆదేశించారు. సామాజిక తనిఖీలు భాగంగా మంగళవారం మండలంలోని అరూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, పదవ తరగతి స్పెషల్ క్లాస్ ల గురించి ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మతో చర్చించి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులంతా కృషి చేయాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, ఉపాధ్యాయులు ఆనంద్, వీరస్వామి, శ్రీదేవి, శ్రవణ్, మంజుల, నస్రిన్, చండీదాస్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## మద్యపాన నిషేధిత గ్రామంగా రాఘవాపురం

*బీబీనగర్, మార్చి 11 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని రాఘవపురం గ్రామం మద్యపానం విషయంలో అధికారుల రికార్డులు ఉన్న సమస్యాత్మక గ్రామాన్ని మద్యపాన నిషేధ గ్రామం గా ఏర్పాటు చేసేందుకు గ్రామస్తులంతా పార్టీలకతీతంగా పార్టీలకతీతంగా ఏకమై మంగళవారం గ్రామ సభ నిర్వహించి గ్రామంలో మద్యపాన నిషేధం గ్రామంగా ప్రకటించారు. గ్రామంలో ఉన్న బెల్ట్ షాపులు మూసివేయాలని తీర్మానం చేసుకొని బెల్ట్ షాపులను మూసి వేయించారు. గ్రామంలో బెల్ట్ షాపులో ఎవరైనా అమ్మకాలు జరిపితే 25 వేల రూపాయల జరిమానా విధించనున్నట్లు తీర్మానం చేశారు. ఎవరైనా మద్యం అమ్మకాలు జరిపితే పట్టించిన వారికి 5000 రూపాయల నజరానా ఇచ్చేందుకు గ్రామస్తులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు నాయకులు పాల్గొన్నారు.



## గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

*భువనగిరి రూరల్ మార్చ్ 11 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యాదవులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తామన్న హామీలు నెరవేర్చాలని యాదవ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పుట్టా వీరేష్ యాదవ్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రేపు జరగబోయే బడ్జెట్ సమావేశంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గొల్ల, కురుమలకు ఇచ్చినటువంటి హామీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, యూనిట్ కు రెండు లక్షలు కేటాయించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. గొల్ల కురుమలకు ఉన్న భూములకు మొత్తం రైతు భరోసా చెల్లించి యాదవులకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్, శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు ర్యకాల రమేష్, జిల్లా నాయకులు నక్కల చిరంజీవి, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం శరత్, యాదగిరిగుట్ట యాదవ సంఘం మండల నాయకులు చుక్కల రాము, తదితరులు పాల్గొన్నారు






## కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

*బీబీనగర్, మార్చి 11 ప్రభాతవార్త:*



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పరిధిలో గల హిందువేర్ పరిశ్రమ లో పనిచేసే బీబీనగర్ చెందిన గొలనుకొండ వెంకటేష్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి కార్మికులందరూ కలిసి ఒకరోజు వేతనాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. బీ ఆర్ టి యు యూనియన్ అధ్యక్షులు గాదె నరేందర్ రెడ్డి, పరిశ్రమ మేనేజర్ వివేక్ తివారి లు మంగళవారం వెంకటేష్ భార్య నాగమణికి 2,16,695 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ సారలింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. రమేష్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ లావాదేవీలపై అవగాహన సదస్సు

*బీబీనగర్, మార్చి 11 ప్రభాతవార్త:*



మండలంలోని పడమటి సోమారం గ్రామంలో మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బీబీనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో వినియోగదారులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆన్లైన్ మోసాలు సైబర్ నేరగాళ్ల మోసపూరిత కాల్స్ నుండి ఎలా ఎదుర్కోవాలో వివరంగా తెలిపారు. ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ప్రాంతీయ కార్యాలయం మేనేజర్ విష్ణువర్ధన్ నాయక్, బీబీనగర్ బ్రాంచ్ మేనేజర్ సాయి ఆదిత్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తిమ్మాపురం స్టేజ్ నుండి సబ్ స్టేషన్ వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలి

*ఆత్మకూరు(ఎం) మార్చి 11 ప్రభాతవార్త*

: మండలంలోని తిమ్మాపురం స్టేజ్ నుండి హైస్కూల్ గాంధీ విగ్రహం మీదుగా సబ్ స్టేషన్ వరకు బీటీ రోడ్డును వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. మంగళవారం మండల కేంద్రములోని సిపిఎం పోరుబాటలో భాగంగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు నివసిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పై నుండి విద్యుత్ తీగలు వెళ్లడం వల్ల పలుమార్లు ప్రజలు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని, డ్రైనేజీ, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఇంకా గ్రామంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేనివారు ఉన్నారని వారందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణానికి సహాయపడాలని కోరారు. రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం దరఖాస్తులు పెట్టుకుని ఎదురు చూస్తున్న వారందరికీ వెంటనే పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. గ్రామాలలో పేరుకపోయిన మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని మంచినీళ్లు, మురికి కాలువలు, రోడ్లు ఆయా వార్డుల్లో పెండింగ్ లో ఉన్నాయని వాటి ఏర్పాటు కోసం ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రచ్చ గోవర్ధన్, టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య , రైతు సంఘం మండల అధ్యక్షులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కందడి వెంకట్ రెడ్డి, ఎపురి బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.



## పేద ముస్లింలకు రంజాన్ సరుకులు అందించాలి

*భువనగిరి రూరల్ మార్చి 11 ప్రభాతవార్త :*

రంజాన్ సందర్భంగా మైనార్టీ పేద కుటుంబాలకు రంజాన్ కానుక కేసీఆర్ ప్రభుత్వం అందజేసిందని, అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రంజాన్ కానుకను పేద కుటుంబాలకు ఇవ్వాలని, రంజాన్ ఇఫ్తార్ విందును కూడా ప్రభుత్వం తరపున ఏర్పాటు చేయాలని, తాగునీటికి ఇబ్బంది కలగకుండా నల్లాల ద్వారా సరిపడ నీళ్లు వదలాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ తరపున వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు ఏ వీ కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, కుశంగల రాజు, తాడం రాజశేఖర్, బర్రె రమేష్, తుమ్మల పాండు, బబ్లు, ఇస్మాయిల్, సైదులు, గద్దంయాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

*భువనగిరి రూరల్ మార్చ్ 11 ప్రభాతవార్త :*

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి భువనగిరి జోన్ నూతన డిసిపిగా నియమితులైన అక్షాంశ్ యాదవ్ ఐపిఎస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ని మంగళవారం సిపి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యాదాద్రి జోన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, నేరశాతం తగ్గింపుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నూతన డిసిపికి సూచించారు.



## అంతిమయాత్రలో పాల్గొన్న మంద కృష్ణ మాదిగ

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 11 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, ఎమ్మార్పీఎస్ నాయకుడు దివంగత కస్తాల శ్రావణ్‌కుమార్ మృతి బాధాకరమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. శ్రావణ్‌కుమార్ పార్థీ వదేహంపై పూలమాలలువేసి నివాళులర్పించి అనంతరం జరిగిన అంతిమయాత్రలో డప్పు కొట్టి దహన సంస్కారాలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణ విషయంలో హుజూర్‌నగర్ ప్రాంతంలో ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచి రాజకీయాల్లో రాణిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో శ్రావణ్‌కుమార్ అకాల మరణం చెందటం కలిచివేసిందన్నారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగా ఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. శ్రావణ్‌కుమార్ ఆత్మ శాంతించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# మర్రిగూడ ధరణి మాయాజాలం అధికారులపై చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

*మర్రిగూడ,11మార్చి,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి నియమ నిబంధనలను తుంగలో తొక్కి రెవెన్యూ అధికారులు అక్రమంగా భూ రిజిస్ట్రేషన్‌లకు పాల్పడుతున్న సంఘటన మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.రియల్టర్లు బాధిత రైతులు భూమి అమ్మకం, కొనుగోలులను ఆసరాగా తీసుకొని ఒరిజినల్ పాస్‌బుక్కులేకున్నా మధ్యదళారీగా మర్రిగూడ మండల కేంద్రంలోని ఓ మీసేవ నిర్వాహకుని ద్వారా అడ్డదారి రిజిస్ట్రేషన్‌లు కొనసాగుతున్నట్లుగా సమగ్ర సమాచారం.ఇటీవల వట్టిపల్లి గ్రామానికి చెందిన 160 సర్వే నెంబర్‌లో 2 ఎకరాలకు పైగా కొనుగోలు చేసిన భూమిని ఐదు లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చినప్పటికీ ,మార్కెట్‌లో భూమి విలువ పరిణామాల దృష్ట్యా అమ్మకందారులు మరో రెండోవ్యక్తికి అమ్ముడు చూపి రెవెన్యూ అధికారులు అధిక మొత్తంలో ముడుపులు తీసుకొని ఒరిజినల్ పాస్ పుస్తకం లేకున్నా రిజిస్ట్రేషన్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం.ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న మొదట కొనుగోలు చేసిన వట్టిపల్లి గ్రామస్తుడు నీల మహేష్ అధికారులు నియమ నిబంధనలు అతిక్రమించి రైతులను మోసం



చేశారని,తక్షణమే తనకు న్యాయం చేకూర్చాలని నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు, చండూరు ఆర్డివోకు మంగళవారం ఫిర్యాదు చేశారు.ఒరిజినల్ పాస్ పుస్తకం,లింక్ డాక్యుమెంట్ తన వద్ద ఉండి,అక్రమంగా రెండో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయడంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణం విచారణ జరిపి మర్రిగూడ మండల ధరణి మాయాజాలం అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు.

# లోవోల్టేజి సమస్య లేకుండా చూడాలి

*చండూరు/గట్టుప్పల,11మార్చి,ప్రభాతవార్త:*



లోవోల్టేజి సమస్యవల్ల పంటలు ఎండిపోతున్నాయని గట్టుప్పల్ మండలానికి చెందిన కొందరు రైతులు మంగళవారం హైద్రాబాద్‌లోని నివాసంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసి విన్నవించారు.రైతుల సమస్యలు విన్న ఎమ్మెల్యే వెంటనే విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి లోవోల్టేజి సమస్యను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో పంటలు ఎండిపోకుండా కాపాడాలని విద్యుత్ అధికారులను కోరారు.నియోజకవర్గ వ్యాప్తంగా మండలాలవారిగా ఎక్కడెక్కడ లోవోల్టేజి సమస్యలు ఉన్నాయనే సమాచారం స్థానిక నాయకుల ద్వారా సేకరించి సత్వరమే పరిష్కరిస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు.

# పేరుకే మున్సిపాలిటీ

*చండూరు,11మార్చి,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలోని 2వ వార్డులో శ్రీనివాస్ టీచర్స్ కాలనీ డ్రైనేజీ సమస్యతో ,సిసి రోడ్డు సమస్యలతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు.కాలనీ ఏర్పడి 40 సంవత్సరాలు అవుతోంది.ప్రభుత్వాలు మారాయి,రాజకీయ నాయకులు మారారు.సిసి రోడ్డు వేస్తామని,డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తామని ఎంతోమంది ఎన్నో రాజకీయ పార్టీల నాయకులు మాటలు చెబుతూ వస్తున్నారుకానీ ఇప్పటివరకు డ్రైనేజీ సమస్యగానీ,సిసి రోడ్డు సమస్యగానీ ఒక్క పనీకాక వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నామని,ఇండ్లులేని దగ్గర వీధిలైట్లు వెలుగుతున్నాయని కాలనీవాసులు అన్నారు.కాలనీలో నెలకొన్న సమస్యల గురించి పై అధికారులకు పలుమార్లు వేడుకున్నా పరిష్కారం కాలేదని అన్నారు.తక్షణమే స్పందించి అధికారులు,రాజకీయ నాయకులు స్పందించి సమస్యలను తీర్చాలని కోరుతున్నారు.ఈ కాలనీలో కంపచెట్లు అధికంగా ఉన్నాయని, దీనికి తోడు డ్రైనేజీ లేకపోవడంతో దోమలు విపరీతంగా ఉంటున్నాయని,దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్‌గానీ,దోమల మందు పిచికారి గానీ చేయడంలేదని,దోమల బెడదతో కాలనీవాసులు చాలా ఇబ్బందులకు గురువుతున్నారన్నారు. అధికారులకు సమస్యలు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని,వార్డు ఆఫీసర్లు రావడం ఇంటిబిల్లులు వసూలు చేయడమే తప్ప,సమస్యలపై పట్టింపులేదని ,చేస్తామనడం,బడ్జెట్ లేదని చెప్పడం,మాటలతో కాలయాపన చేస్తున్నారని ,సమస్యలు మాత్రం పట్టించుకోవడంలేదని వాపోయారు.అధికారులు తక్షణమే స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఘనంగా సన్మానం

*చండూరు రూరల్,11మార్చి,ప్రభాతవార్త:*



మండలంలోని పుల్లెంల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కూపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన కస్తూరి ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతార్జతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు లేనిదే సమాజం లేదని అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారన్నారు.సృష్టికి ఆధారం,సహనానికి మారుపేరైన మహిళామణులను గౌరవించాలని,అన్ని రంగాలలో దూసుకుపోతున్న మహిళలకు మనవంతుగా చేయూతనిద్దామని అన్నారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే త్యాగాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు ఇరిగి శివ, ముక్కాముల రాజు,ముక్కాముల సైదులు,పాఠశాల ఉపాధ్యాయులు రాపోలు లక్ష్మినారాయణ, మహిళా ఉపాధ్యాయులు హైమవతి,కూపిరెడ్డి సువర్ణ,సునీత,సుగుణ,లక్ష్మి,స్వప్న,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# బట్టీలు నిబంధనలు పాటించాలి

*చింతపల్లి,11మార్చి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని మైనింగ్ ఏడి సామిల్ జాకప్ సూచించారు.మంగళవారం నసర్లపల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలను ఆయన ప్రజలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలనుండి ఫిర్యాదులు రావడంతో గ్రామంలోని ఇటుక బట్టీలను పరిశీలించినట్లు తెలిపారు.ఇటుక బట్టీల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించి నిర్వహించాలని సూచించారు.పంచాయతీ,మైనింగ్ అనుమతులు లేకుండా బట్టీలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆయన వెంట తహసీల్దార్ రమాకాంత్‌శర్మ,ఎంపిడివో సుజాత,ఆర్ఐ సునీతతోపాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# ప్రభాతవార్త కథనానికి అధికారుల స్పందన

*మునుగోడు,11మార్చి,ప్రభాతవార్త:*

ఆర్ అండ్ బి రోడ్డు హరితాహారం చెట్లను ఆక్రమించి పోసిన మట్టికట్టను మంగళవారం అధికారులు తొలగించారు.మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామ శివారు బచ్చన్నకుంట వ్దద మట్టికట్టతో ఆర్ అండ్ బి రహదారి ఆక్రమణపై ఆదివారం ప్రభాతవార్తలో కథనం ప్రచురితం అయిన విషయం పాఠకులకు విదితమే.రహదారి ఆక్రమణపై స్పందించిన మండల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మట్టికట్ట తొలగించారు.దీంతో చీకటిమామిడిఆ గ్రామస్తులు పలువురు వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రభాతవార్తను,అందుకు స్పందించిన మండల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మునుగోడు వార్త

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**..రూ.లక్ష రుణమాఫీ పట్ల సర్వత్రా హర్షం**

**.స్థానిక ఎమ్మెల్యే కృషి పట్ల కృతజ్ఞతలు**

*చండూరు,11మార్చి,ప్రభాతవార్త:*



చేనేతలకు రూ.లక్ష రుణమాపీ చేస్తూ ప్రభుత్వం జివో విడుదల చేసిన సందర్భంగా మంగళవారం చేనేత పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ చౌరస్తాలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,సిఎం రేవంత్‌రెడ్డి,మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,తుమ్మల నాగేశ్వర్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాఈజ సర్పంచ్ కోడి గిరిబాబు ,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేతలపట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఎప్పటికప్పుడు కృషి చేస్తూ కార్మికులకు అండగా నిలుస్తున్నారని అఆన్నరు.భవిష్యత్తులోనూ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం అందరూ కలిసి పాలాభిషేకం కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్రీనివాసులు,సిపిఎస్ నాయకులు రాపోలు జగదీష్,కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జూలూరి వెంకటేశం,బొల్ల వెంకటేశం,చిట్టిపోలు వెంకటేశం,కోశాధికారి వర్కాల విజయ్,రాపోలు జగదీష్,ప్రధాన కార్యదర్శి దూస గణేష్,ప్రచార కార్యదర్శి సంగెపు మల్లేష్,సంగెపు గణపతి,యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్,గంజి అశోక్,శ్రీకాంత్, రావిరాల రాజు,శివరాజు,ఏషాల మహేష్,తిరందాసు ఆంజనేయులు,ఏటి సుధాకర్,నందు,వీరేశం,సత్తయ్య,శ్రీనాథ్,రాఘవేంద్ర,రవి,పుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న వరి పంటలను పరిశీలించిన అధికారులు

*మునుగోడు,11మార్చి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని జక్కలవారిగూడెం గ్రామంలో ఎండిపోతున్న వరి పంటలను మంగళవారం వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వేణుగోపాల్ పరిశీలించారు.ఈ సందర్భంగా చౌడు భూమిలో వరి పంట వేసుకున్నప్పుడు జింకు లోపం వస్తుందని,దానివల్ల పంట ఎదుగుదల తగ్గిపోయి ఇటుకరంగులోకి మారిపోయి పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని రైతులకు అవగాహన కల్పించారు.దీని నివారణకు తప్పనిసరిగా 20కెజిల జింకును విధిగా వేసుకోవాలని,లేనిచో పైపాటుగా పిచికారీ చేయాలని సూచించారు.యసంగి సీజన్‌లో బోర్లకింద వరి సాగు చేసుకునే రైతులు నీటి లభ్యతనుబట్టి ఆరుతడి పంటలైన పప్పు ధాన్యాలు మొక్కజొన్న, ఇతర కూరగాయలు సాగు చేసుకోవాలని కోరారు.రైతులు బిందు సేధ్యంలో అయిల్‌ఫామ్ తోటల పెంపకం చేసుకోవాలన్నారు.నీ టోటలకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని ,పూర్తి వివరాలకు సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉధ్యానవనశాఖ అధికారిని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో (టెక్నికల్) మల్లేష్,ఏఈవో మౌనిక,రైతు కర్నాటి ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్లో స్టేట్ టాపర్స్‌గా న్యూవిజన్ విద్యార్థులు

*నకిరేకల్ .ప్రభాతవార్త .మార్చి 11*

వేద అకాటమి ఆఫ్ అమరావతి( ఆంధ్రప్రదేశ్) వారు 20 25 సంవత్సరానికి నిర్వహించిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్లో తమ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి . అశోక్ కుమార్ తెలియజేశారు సెకండరీ స్కూల్ విభాగంలో టంగుటూరి భవ్యశ్రీ . తండ్రి కృష్ణ రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించి మొదటి బహుమతిగా లెనోవా టాబ్ ని గెలుపొందారని మరియు పెండెం. చరణ్ కు 4000 రూపాయలు నగదు బహుమతి మరియు సీనియర్ సెకండరీ విభాగంలో సంద్ర . శ్రావణి 3000 రూపాయలు నగదు బహుమతి మరియు షీల్డ్ లు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలియజేశారుఅలాగే మొత్తం 30 మంది విద్యార్థులు వివిధ విభాగాలలో షీల్డ్ ను . ప్రశంస పత్రాలు సాధించి తమ పాఠశాలకు



గర్వకారణంగా నిలిచారని పాఠశాల పోటీ పరీక్షల ఇన్చార్జి కె . రంజిత్ రెడ్డి తెలియజేశారుఈ సందర్భంగా పాఠశాల లో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ మరియు ఉపాధ్యాయుని . ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు

# రిసెర్చ్ స్కాలర్ గా ఎంపికైనందున అభినందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 11*

నకిరేకల్ పట్టణానికి చెందిన గంజి సాయిరాం తమిళనాడుచెన్నై నందు గల డాక్టర్ లీబిళి ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూనివర్సిటి నందు పి.హెచ్.డి విద్యార్థిగా సోమవారం సాయంత్రం విడుదల చేసిన పలితాల్లో ఎంపికకా బడినందున నకిరేకల్ లీలితి వేముల వీరేశం మంగళవారం రోజున నకిరేకల్ పన్నాలగూడెంలోని తన క్యాంప్ కార్యాలయం నందు అభినందించారు. పిజికల్ ఎడ్యుకేషన్ నందు మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి, పిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ద్బీ.లీబిళి ఎడ్యుకేషనల్



అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూనివర్సిటి వారు నిర్వహించిన ప్రవేశపరీక్ష మరియు ప్రజంటేషన్ !! ఇంటర్వ్యూ నందు ఉత్తమ ప్రతిభ కనబరచి ఎంపిక కావడం మరియు పిజికల్ ఎడ్యుకేషన్ మీద ఉన్న ఆసక్తితో అదే విభాగం నందు ఉన్నత చదువు కొనసాగించడం సంతోషించదగిన విషయం అని లీలితి తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు నకిరేకంటి ఏసుపాదం, నరేందర్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పు పరువు హత్యలు చేసేవారికి గుణపాఠం

*చిట్యాల, మార్చి 11, ప్రభాతవార్త*



ప్రణయ్ హత్య కేసులో నల్లగొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు, పరువు హత్యలు చేసే వారికి తగిన గుణపాఠం చెబుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం మాట్లాడుతూ న్యాయస్థానం, పోలీసు అధికారుల పాత్ర ఈ కేసు విషయంలో మంచి కృషి చేసిన ఫలితంగా హంతకుడికి ఉరి శిక్ష, సహకరించిన వారికి యావజ్జీవ శిక్ష పడిందని చెప్పారు. ప్రణయ్ కుటుంబానికి రక్షణగా, దోషులకు శిక్ష పడేవిధంగా పని చేసిన వారందరికీ ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. అదే విధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 2017 సంవత్సరంలో జరిగిన అంబోజు నరేష్, స్వాతి కేసులో సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల కేసు కోర్టులో కొట్టి వేయబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసును హైకోర్టు లో అప్పీలు చేసి, కేసు మిస్టరీ చేధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, మెట్టు నర్సింహా,పాలమాకుల అర్జున్, నలపరాజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# బోరు బావిని వాడుకలోకి తీసుకురావాలి : సిపిఎం డిమాండ్

*చిట్యాల, మార్చి 11, ప్రభాతవార్త*



మున్సిపాలిటీలోని 12వ వార్డు జడ్పీ ఉన్నత పాఠశాల వెనుక మంచినీటి బోరును వాడుకలోకి తీసుకువచ్చి తాగు నీటి సరఫరా చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. బోరుబావిని నిరుపయోగంగా మార్చారని, తక్షణమే మోటారు బిగించి కాలనీ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య అధికారులను కోరారు. మంగళవారం 12వ వార్డులో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజుయాదయ్య, జిట్టా స్వామి, అక్కనపెల్లి నాగయ్య, రవి, సత్తయ్య, సైదమ్మ తదితరులు ఉన్నారు.

# ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి.. మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి.

*నిడమనూరు ప్రభాత వార్త మార్చి1*



నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామంలో ని పురాతన దేవాలయమైన శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ముఖ్యఅతిథిగా మంగళవారం పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని అన్నారు. శ్రీ పద్మావతి, అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా జరిపించాలని అన్నారు. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఎడవల్లి విజయ్ కుమార్ రెడ్డి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మేరెడ్డి వెంకట్ రాహుల్ రెడ్డి, పెద్దవూర లింగారెడ్డి, భగవాన్ నాయక్, ఉన్నం చిన్న వీరయ్య, మాజీ సర్పంచ్ అల్లంపల్లి మైసయ్య, గణపురం సత్యనారాయణ, మర్రి శ్రీను, తాడూరి లక్ష్మయ్య, గూడ పూరి నాగమ్మ గంగాధర్, కోట్ల సైదయ్య, మేరెడ్డి వెంకటరమణ, నాగార్జున, గుండెబోయిన లక్ష్మయ్య, అల్లంపల్లి ప్రసాద్, చరక శ్రీను, అల్లంపల్లి కృష్ణ, వెంకటాచార్యులు, రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిఏపల్లిలో లింగమంతుల స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

*పెద్ద అడిశర్లపల్లి,మార్చి11,ప్రభాతవార్త:*



పీఏ. పల్లి మండల కేంద్రంలో ఈనెల 16వ తేదీ నుండి 17 వరకు జరగనున్న శ్రీ. లింగమంతుల స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ చేతుల మీద గా మంగళవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. భక్తులకు భగవంతుని దివ్య అనుగ్రహాన్ని పొందే గొప్ప అవకాశం బ్రహ్మోత్సవాలలో కలుగుతుందని అన్నారు. ప్రజలలో భక్తి భావాన్ని పెంచి, మనశ్శాంతిని పెంపొందించే విధంగా పండుగలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పీఏ పల్లి మాజీ యంపీపి లు తేర సత్యనారాయణ రెడ్డి, రాజమ్మ నారాయణ, పిఎ పల్లి పీఏసీఎస్ చైర్మన్ తేర మణిపాల్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ సైదమ్మ, శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు బొల్లిగొర్ల కొండల్ యాదవ్, ఎల్లేష్ యాదవ్, పిల్లి కృష్ణయ్య యాదవ్, చల్ల అన్వేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుల కొరకు బీఈడీ కళాశాలలు విద్యా ప్రమాణాలు పాటించాలి

**ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్.**



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి ॥** ఉత్తమ ఉపాధ్యాయుల కొరకు బీఈడీ కళాశాలలు విద్యా ప్రమాణాలు పాటించాలని ఎంజియు ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. మంగళవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆడిట్ సెల్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ పరిధిలోని బిఈడి కళాశాలల అకాడమిక్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ కళాశాలల ప్రిన్సిపాల్ మరియు యాజమాన్యాలకు విద్య ప్రమాణాలు మెరుగుపరచుటకు తగు సూచనలు చేశారు. దేశ భవిష్యత్తును దిశా నిర్దేశం చేయగల శక్తిమంతమైన సమాజాన్ని సృష్టించే బిఈడి కళాశాలలపై గురుతర బాధ్యత ఉందన్నారు. ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ దార్శినికతతో విద్య సంస్థలు ముందుకు సాగాలని సూచించారు. విధిగా విద్యార్థుల హాజరు నియమాన్ని పాటిస్తూ, బయోమెట్రిక్ విధానం అమలుపరిచలని, అర్హతలు కలిగిన అధ్యాపకులను నియమించాలని సూచించారు. మారిన సిలబస్‌కు అనుగుణంగా పాఠ్య పుస్తకాల రచనకు అనుభవజ్ఞులైన అధ్యాపాకులు ముందుకు వస్తే సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా॥వై ప్రశాంతి, డిప్యూటీ డైరెక్ట్ డా జయంతి, డా అమరేందర్, వివిధ బి ఈ డీ కళాశాలల ప్రిన్సిపాళ్ళు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షకు 12 మంది గైర్హాజరు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి ॥**మండల కేంద్రంలోని టిజిడబ్ల్యుఆర్ఎస్ జూనియర్ కళాశాల కట్టంగూరు పరీక్షా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఇంటర్‌మీడియేట్ పరీక్షలో జెనరల్ విద్యార్థులు మొత్తం 227 మందికి గాను 215 మంది హాజరయ్యారని, ఒకేషనల్ పరక్షకు 38 మందికి గాను 34 మంది హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్‌లో 12 మంది, ఒకేషనల్‌లో 4 విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రానికి డిఈసి సభ్యులు ఎం.శ్రీదేవి, బి.ధనరాజ్, ఎండి.ఇస్మాయిల్‌లు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి తగు సూచనలు అందజేశారు.




# నేర సమీక్షా సమావేశం

## సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

**జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్**

*నల్గొండ.ప్రతినిధి. ప్రభాతవార్త మార్చి 11*

ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి. నేర నియంత్రణలో బాగంగా అన్నీ ప్రాంతాలలో సిసిటివి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి.ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు,సిబ్బంది పని చేయాలి. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయ మూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న




కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షి ంచడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయా లన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించు కుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ఏర్పాటుకు కృషి చేయాలని,నేర నియంత్ర ణతో పాటు, జరిగిన నేరాలను చేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్చంధంగా వారి గ్రామలలో, ప్రధాన కూడళ్లలో, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్స హించా లన్నారు. హైవేలు, ప్రధాన కూడళ్లలో, పార్కింగ్ ప్రాంతాలలో,



పెట్రోల్ పంపులు, ధాబాల ఎంట్రీ, ఎగ్జిట్ లలో హై రెజల్యూషన్ గల సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకునేల సంభందిత యజమానులకు తెలియజేయాలని ఎస్.హెచ్.ఒ. లకు సూచనలు చేశారు. వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ఈ సమావేశంలో తిళీశి మోనిక ,యస్.బి డియస్పి రమేష్, డిటిసి డీఎస్పీ విఠల్ రెడ్డి,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు, డిసిఆర్బి డీఎస్పీ సైదా,సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.

# జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం నల్లగొండలో మినీ జాబ్ మేళ

*నల్గొండ .ప్రభాతవార్త. మార్చి 11*

నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు పలు ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలను కల్పించుటకు 13 . 3 .2025 ఉదయం 10 గంటల 30 నిమిషాలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం . ఐటిఐ క్యాంపస్ . నల్లగొండలో జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు నల్లగొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్. పద్మ తెలిపారుఇట్టి జాబ్ మేళలో ఎంపిక కాబడిన వారు నల్లగొండ . హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పనిచేయవలసి ఉంటుంది . వారికి నెల జీతం నెలకు 10.000 రూపాయల నుండి 25 వేల రూపాయల వరకు ఉంటుందిఇట్టి ఉద్యోగాలకు ఏ్హ్ నుండి డిగ్రీ( ఆల్ ట్రేడర్స్) చదివిన 18 నుండి 35 సంవత్సరముల వయసు గల వారు అర్హులు . ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క బయోడేటా మరియు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఐ టి ఐ క్యాంపస్ నల్గొండకు హాజరు కాగలరుమరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 7893 420435/ 7095 612 963

# నల్గొండ జిల్లాలో ఆయా ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్న పంటలకు సాగునీరు అందించేందుకు ఎలాంటి ఇబ్బంది లేదు

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ. ప్రభాతవార్త .మార్చి ll** రవి పంటలకు సాగునీటి విడుదల నిర్వహణపై సోమవారం రాష్ట్ర మంత్రులు చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన నేపథ్యంలో మంగళవారం మంత్రులు ఆదేశాలు మేరకు నల్గొండ జిల్లా పానగల్ సమీపంలో ఉన్న ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ను రెవెన్యూ ఇరిగేషన్ వ్యవసాయ అధికారులతో కలిసి సందర్శించారు రబిలో సాగులో ఉన్న పంటలకు సాగునీరు అందటం లేదని వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని, రైతులను తప్పుదోవ పట్టించి దుష్ప్రచారాలు చేసే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు, ఉదయ సముద్రం ప్రాజెక్టుల కింద ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎలాంటి నీటి కొరతలేదని ఆమె తెలిపారు.ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో 1.5 టిఎంసిల నీటికి గాను 0.86 టీఎంసీల నీటిని ఉదయ సముద్రం ద్వారా వదలడం జరుగుతున్నదని, ప్రస్తుతం ప్రాజెక్టు కింద ఉన్న 67,000 ఎకరాలకు ఈ నీరు సాగు బడికి వార బంది ప్రకారం పంట కోత వచ్చేవరకు ఇస్తామని తెలిపారు. అందువల్ల రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. ఉదయ సముద్రం డి40 కింద ఉన్న 11 ఎల్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ 11 ఎల్ కింద ఉన్న మామిడాల, సర్వారం, ఇందుగుల, గోరింకలపల్లి గ్రామా



లన్నిటికీ వారబంది ద్వారా నీరు వస్తుందని, ఈ గ్రామాల తర్వాత కూడా సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించేందుకుగాను రెవెన్యూ ,ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో సంయుక్తంగా ఉదయ సముద్రం ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టు కింద నీటి కొరత గాని ,తేమ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, ఫిబ్రవరి నుండి ఎండలు తీవ్రమైన దృష్ట్యా కొంతవరకు నీరు తగ్గిన మాట వాస్తవమని ఆమె తెలిపారు. ఉదయ సముద్రం కు సాగునీటిని విడుదల చేసిన తర్వాత 30!! భూగర్భ జలాలు పెరిగాయని అందువల్ల ఉదయ సముద్రం చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని చెప్పారు. ఇరిగేషన్ ,పోలీస్ రెవిన్యూ, వ్యవసాయ అధికారులు అందరూ సాగునీటిని ఎప్పటికప్పుడు నియంత్రణ చేస్తున్నామని, ఏ ప్రాంతంలో ఎంత నీటిని ఇవ్వాలనే విషయంపై ప్రతి రోజు పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులు ,ప్రజలు విషయంలో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.జిల్లాలోని



అన్ని మండల వ్యవసాయ అధికారుల కార్యాలయాలలో ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేశామని, వ్యవసాయానికి సంబంధించి సాగునీరు ,తాగునీటి విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే పిర్యాదులు సమర్పించవచ్చని, తక్షణమే సంబంధిత శాఖల అధికారులు వీటిని పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నకిరేకల్ ,మునుగోడు, నల్గొండ నియోజకవర్గాలలోని కెనాల్స్ ద్వారా సాగు చేసే భూములకు ఎలాంటి సాగునీటి కొరతలేదని, 10 రోజుల్లో ఇక్కడ కోతలు కూడా పూర్తి కానున్నాయని, అయితే దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాలలో సాగు చేస్తున్న వేరుశనగ పంటలు ఆలస్యంగా సాగు చేశారని, అక్కడ కూడా పంటలు ఎండిపోకుండా రైతులు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉదయ సముద్రం ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

*పెద్ద అడిశర్లపల్లి (నేరేడుగొమ్మ) మార్చి11ప్రభాతవార్త:*



నేరేడుగొమ్ము గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక రథోత్సవ వేడుకలు సోమవారం రాత్రి వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి శేష వస్త్రాలను అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షి ంచుకోవడం ప్రజలందరూ బాధ్యతని గుర్తుచేశారు.దేవాలయ అభివృద్ధి కోసం అవసరమైన సహాయం ప్రభుత్వం తరఫున అందించేందుకు కట్టుబడి ఉంటామని తెలియజేశారు. సమిష్టి కృషితోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని, నేరేడుగొమ్ము మండల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ముక్కమళ్ళ వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, మాజీ ఎంపీపి పాలెంక నాయక్, బిక్కు నాయక్, మాజీ జడ్పీటిసి బాలు నాయక్, సీనియర్ నాయకులు పాప నాయక్, బోజ్య నాయక్, కొండల్ రెడ్డి, గిరి యాదయ్య, వెంకటయ్య యాదవ్, సురేందర్ రెడ్డి, జైపాల్ నాయక్, యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 11*

అప్పులు తెచ్చి పెట్టినా తన భార్యను బ్రతికించుకోలేకపోయానని విలపిస్తూ భార్య మృతి వల్ల దు:ఖ సాగరంలో విలపిస్తున్న మండలంలోని చిప్పలపెల్లి గ్రామానికి చెందిన వలిగొండ శంకరయ్యను నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ నాయకులు మాజి గ్రంధాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి మంగళవారం చరవాణి ద్వారా పరామర్శించి ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన ఆయన భార్య పద్మ చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి 5000 రూపాయలను తన వంతు సహాయంగా స్థానిక నాయకుల ద్వారా పంపించి వారికి మనోధైర్యాన్ని కలిగించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి - ఎమ్మెల్యే

*నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 11*

అన్ని డబల్ బెడ్ రూం ఇళ్ళకు మైలిక వసుతల సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలను నెరవేర్చడానికి కట్టుబడిఉన్నామని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.మంగళవారం నార్కెట్పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లంల గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లకు రూ.85.34 లక్షల వ్యయంతో , అదే విధంగా ఔరవాణి గ్రామంలో రూ.56.45 లక్షల వ్యయంతో మౌలిక వసతుల కల్పన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడుతూ అతి త్వరలో డబుల్ బెడ్ ఇండ్లులను లబ్దిదారులకు పంపిణీ చేస్తాం అని అన్నారు.

# మూసి ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలి

*.వేములపల్లి,మార్చ్ 11ప్రభాత వార్త*

:ఎండిపోతున్న పంట పొలాలు పరిశీలించిన సీపీఎం బృందం.మూసీ ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం పార్టీ రాష్ట్ర మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని ఆమనగల్లు,రావువారిగూడెం, లక్ష్మీ మ్రదేవిగూడెం గ్రామాలలో ఎండిపోతున్న పంట పొలాలను రైతులు, సీపీఎం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ ప్రాజెక్టు క్రింద మాడ్గులపల్లి, వేములపల్లి,తిప్పర్తి మండలాల రైతులు ఎకరాకు 30 వేలకు పైగా పెట్టుబడి పెట్టి వారి పంట వేశారన్నారు.ప్రాజెక్టులో నీరు ఉండడం వలన నీరు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటాయని నమ్మకంతో పంటను వేశారన్నారు.రైతులు అప్పులు తీసుకొచ్చి ఆరుగాలం కష్టపడి పండించిన పంట చివరి దశలో ఎండిపోతున్న కూడా అధికారులు పట్టించుకోకపోవడం చాలా అన్యాయం అన్నారు.ప్రాజెక్టు పైన అజమాయిషీ లేకపోవడం వలన నీళ్ళు ఉన్నా కోసం చివరి రైతాంగానికి నీరు అందించడంలో అధికారులు నిరక్ష ్యల్లి వహిస్తున్నారు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మరియు ఇరిగేషన్ అధికారులు స్పందించి నీటిని అందించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరానికి కనీసం 20 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.పంటల భీమా పథకం అమలు చేసి బ్యాంక్



రుణాలను వెంటనే మాఫీ చేయాలన్నారు.ఇది రైతు ప్రభుత్వం అన్ని చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతులను పట్టించుకోక పోవడం చాలా అన్యాయం అన్నారు.వెంటనే మూసీ ప్రాజెక్టు క్రింద ఉన్న పంట పొలాలను ప్రభుత్వం మరియు ఇరిగేషన్ అధికారులు పరిశీలించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్దన,జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్ మండల నాయకులు పతాని శ్రీను,తంగెళ్ళ నాగమణి,అయితగాని విష్ణు,చింతచెర్ల శ్రీను,పిండి వెంకట్ రెడ్డి,సబ్బు రవీందర్ రెడ్డి,అల్లుబెల్లి వెంకట్ రెడ్డి మరియు రైతులు చింతకాయల గంగయ్య,రావు వెంకట్ రెడ్డి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## ఫిజియోథెరపీ శిబిరంలో పాల్గొనాలి

*త్రిపురారం. ప్రభాతవార్త*



ప్రభుత్వం, స్వచ్ఛంద సేవలు అందించే వీల్ చైర్ లాంటి పరికరాలను వినియోగించుకొని భవిత పాఠశాలలో నిర్వహించే ఫిజియోథెరపీ శిబిరంలో పాల్గొని సత్ఫలితాలు పొందాలని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. ఆలిం కంపెనీ సంస్థ నుండి మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన జీ మహేశ్వరి, త్రిపురారం గ్రామానికి చెందిన యు గౌతం, జి ప్రణవి లకు ప్రత్యేక అవసరాల విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో పంపిణీ చేసిన సహాయ సాధనాల కార్యక్రమంలో వారికి వీల్ చైర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సాధనాల వినియోగం వల్ల ప్రతిరోజు ప్రత్యేక అవసరాలు పిల్లలు పాఠశాలకు వెళ్లడం వలన గణనీయమైన మార్పులకు దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలోఐ ఈ ఆర్ పి సభ్యులు ఎస్ కే జానీ పాషా, ఏ శ్రీనివాస్, ఫిజియోథెరపిస్ట్ మధు, ప్రధానోపాధ్యాయుల బి వనజ తదితరులు పాల్గొన్నారు.

## మెసెంజర్ పోస్టు కు దరఖాస్తు స్వీకరణ

*మాడుగులపల్లి, మార్చి 11ప్రభాత వార్త*



మండల కేంద్రం లోని,( ఎమ్ఆర్సి ) మండల రిసోర్స్ సెంటర్. ఒక మెసెంజర్పోస్టుకుదరఖాస్తు చే సు క ోవాలని, మండల (ఎమ్ఈఓ ) మండల విద్యాధికారిని సి హెచ్ వెంకటమ్మ ( పకటన లో తెలిపారు.ఇట్టి పోస్టును ఒప్పంద ప్రాతిపదిక నని య ామి ంచడం జరుగుతుందని, ద రఖ ాస్తు దారులు మండల స్థానికులై ఉండి, పదవ తరగతి పాసైన వారు, 18 నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగి, ఒక జత జిరాక్స్ పత్రాలతో, మార్చి 12 తారీకు నుంచి 15 తారీకు లలో మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## పెద్దల సభకు గిరిజన బిడ్డ

*.మాడుగులపల్లి, మార్చి 11ప్రభాత వా*



ప్ార్టీని నమ్ముకొని పనిచేసే వారికి పదవులు వరిస్తాయి అనడానికి నిదర్శనమే, మన గిరిజన ముద్దుబిడ్డ కేతావత్ శంకర్ నాయక్ ను ఎమ్మెల్యే కోటా లో, ఎమ్మెల్సీ గా ప్రకటించడం సంతోషకరమని, గౌడ సంఘం మండల అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు తాందేర్ పల్లి నాగరాజు తెలిపారు. శంకర్ నాయక్ రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి, నాటి నుండి పార్టీ కోసం పనిచేశాడ ని, దామరచర్ల మండల అధ్యక్షులు గా, జెడ్ పి టీ సి గా,మండల ఎమ్ పి పి గా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, మిర్యాలగూడ టౌన్ ప్రెసిడెంట్ గా, ప్రస్తుతం నల్గొండ జిల్లా అధ్యక్షునిగా. పార్టీ కోసం నిత్యం ప్రజలతో మమేకం అయిన నాయకుడు కేతావత్ శంకర్ నాయక్ అని, ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీ గా ప్రకటించడం తో, మాడుగులపల్లి మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మూసి చివరి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలి

*.మాడుగులపల్లి, మార్చి 11ప్రభాత వార్త*



మూసీ ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని, బి ఆర్ ఎస్ పార్టీ మాడుగులపల్లి మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య డిమాండ్ చేశారు. మండలంలోని పాములపహాడ్, పోరెడ్డి గూడెం, కల్వల పాలెం, ఎరుకల గుట్ట చిరుమర్తి , గ్రామంలో ఎండిపోతున్న పంట ను కాపడాలని, మూసీ ప్రాజెక్టు క్రింద మండల రైతులు ఎకరాకు 30 వేలకు పైగా పెట్టుబడి పెట్టి వారి పంట వేశారన్నారు.ప్రాజెక్టులో నీరు ఉండడం వలన నీరు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటాయని నమ్మకంతో పంటను వేశారన్నారు.రైతులు అప్పులు తీసుకొచ్చి ఆరుగాలం కష్టపడి పండించిన పంట చివరి దశలో ఎండిపోతున్న కూడా అధికారులు పట్టించుకోకపోవడం చాలా అన్యాయం అన్నారు.ప్రాజెక్టు పైన అజమాయిషీ లేకపోవడం వలన నీళ్ళు ఉన్నా చివరి రైతాంగానికి నీరు అందించడంలో అధికారులు నిరక్ష ్యల్లి వహిస్తున్నారని .ఇప్పటికైనా ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు స్పందించి నీటిని అందించాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాబయ్య డిమాండ్ చేశారు. అనలేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం సాయం

*రాజుపేట, మార్చి 11 ప్రభాతవా*

ఇటీవల రాజుపేట గ్రామం కొత్తకాలని లో మరణించిన షాపూరి యాదమ్మ కుటుంబానికి మంగళవారం గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటె లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గొల్ల కొండ బిక్షపతి, నరసింహులు, అశోక్, సాధన బోయిన నరేష్, గౌటే భాస్కర్, కొత్త కర్నకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గౌటే లక్ష్మణ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు



## బేగంపేటలో సాంప్రదాయ బద్ధంగా గీతా యజ్ఞం

*రాజాపేట, మార్చి 11 ప్రభాతవా*



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో బ్రహ్మ ముహూర్తంలో మంగళవారం గీత యజ్ఞం నిర్వహించగా ఆలయ నిర్వాహకులు రాఘవదాసు, పొట్టి మరి హరే రామ హరే కృష్ణ బత్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రెండు సంవత్సరాల నుండి ప్రతి శుక్ర శనివారం రోజు సాయంత్రం విష్ణు సహస్రనామాలు లలిత సహస్రమ్మ నామార్చనలు భజనలు ప్రతినెల పౌర్ణమి ముందు ద్వాదశి రోజు గీత యజ్ఞము కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు భోగ హరినాథ్ తెలిపారు. హరే కృష్ణ హరే రామ భక్త కమిటీ అధ్యక్షులు చెడదీపు సత్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా భోగ హరినాథ్ మాట్లాడుతూ ఇలాంటి యజ్ఞ ఆధ్యాత్మిక నామ భజనలు జరిగినప్పుడు కాలానికి అనుకూలంగా వర్షాలు పడతాయని వాడి పంటలు సమృద్ధిగా కలుగుతాయని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని తెలుపుచూ నిత్యం ఆధ్యాత్మిక సేవ కోసం ప్రజలు కొంత సమయం కేటాయించాలని కోరారు. యజ్ఞకర్తలు భోగ లత దివాకర్, పెంటవాణి, దయాకర్ విప్ప వర్షిని నరేందర్, భోగ వసంత భోగనిర్మల బోగ సుగుణ, ఇంద్రారెడ్డి సిద్ధూ వీరయ్య నాగరాజు పెంట లక్షి ్మ చెర్దీపు కృష్ణ కావ్య శ్రావణి కవిత అంబాబాయి ఆంజనేయులు బాలమని ఉమ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చీప్ పిఆర్ఓ జన్మదిన వేడుకలు

*తుర్కపల్లి ,మార్చ్ 11 ప్రభాత వా*



త్తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగం వెంకటేశం, పెండెం రవి, యాదగిరిగుట్ట రాజు, పెండెం శ్రీనివాస్ ,పత్తిపాటి రమణాకర్, మన్నె చంద్రమోళి, జూపల్లి బాలకృష్ణ ,గుజ్జ మనోహర్, కర్రె రాజకుమార్, ఆరే నరసింహులు, చిలువేరు రవి, అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు

## ఆలయ ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి

టేకులపల్లి, ప్రభాతవార్త:టేకులపల్లి మండలం కోయగూడెం పంచాయతీ గంగాపురం గ్రామం నందు బొడ్రాయి, ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్టకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించిన ఇల్లందు ఎమ్మెల్యే సతీమణి కోరం లక్షి ్మ , జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను నష్టపరిచే పనులు చేస్తే వారిపై చర్యలు

## మండలపార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి11,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట దెబ్బ తీసే విధంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రవర్తిస్తే వారిపై చర్యలు తీసుకొనున్నట్లు హుజూర్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి హెచ్చరించారు.మంగళవారం గోపాలపురం గ్రామకాంగ్రెస్ కార్యకర్తలు ఆయనను కలిసి గ్రామంలో కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో ఉన్నవారు క్రమశిక్షణ తో ఉండాలని,అందరూ కలిసికట్టుగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. గ్రామఅభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని చెప్పారు. రానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని కోరారు.అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు



తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్న వారిని గుర్తించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకొనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమములో శాసనాల నాగసైదయ్య,చీకూరి అంజయ్య, సిద్దెల బిక్షం, బెల్లంకొండ గురవయ్య,మాశంపల్లి సైదలు,కాల్వ పెదవెంకటేశ్వరరావు,చీకూరి సతీష్,చీకూరి మల్లిఖార్జున్,యంగళ్‌రెడ్డి రాంమోహన్ రెడ్డి,షేక్ నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రహిత భారత్ ప్రతి ఒక్కరి బాధ్యత

*నేరేడుచర్ల మార్చి 11 ప్రభాతవార్త*

టీబీ రహిత భారత్ ప్రతి ఒక్కరి బాధ్యత అనినేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పున్న నాగిని కోరారు, ఆమె మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలోనిక్షయ శివిర్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరంలో మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు, క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారువారి కుటుంబ సభ్యులు, దగ్గు, కళ్లె లో రక్తం పడటం, రాత్రి పూట జ్వరం తో కూడిన చెమటలు పట్టడం, ఆయాసం,ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, నీరసం వంటి లక్షణాలు వున్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలి అని అన్నారుతెమడ పరీక్షలు, డిజిటల్ చెస్ట్ ఎక్స్ రే లు, రక్తపోటు,మధుమేహం పరీక్షలు చేసుకోవాలని అందరు అవగాహన కలిగి వుండాలని అన్నారు,టీబిలక్షణాలతో వున్న 30 మంది, స్ఫుట



పరీక్షలు120 మంది డిజిటల్ ఎక్స్ రేలు మధుమేహం,రక్తపోటు తదితరపరీక్షలుచేయించుకున్నారు,ఈకార్య క్రమం లో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది. శ్రీనివాస్ సూపర్వైజర్ దైదవెంకటేశ్వర్లు, వైద్య ఆరోగ్య సిబ్బందిపి.రమ్య,జివిద్య, రచ శారదకె మమత,కిరణ్, బి.ప్రసాద్ హెల్త్ అసిస్టెంట్ లుజిఎం నర్సయ్య జి. సునీత ఆశాలు వి.గుర్వమ్మ, యశోద, సునీత, రాజ్యం, మంజుల, విజయ నిర్మల, మున్సిపల్ సిబ్బంది వెంకట్, జానీ,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి

*గరిడేపల్లి, మార్చి 11, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గరిడేపల్లి లో సోమవారం జరిగిన రైతు సంఘం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల కంటే ఎక్కువగా రుణాలు తీసుకున్న వారికి కూడా వెంటనే మాఫీ చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన రుణమాఫీ నేటికీ పూర్తిస్థాయిలో చేయకుండా వేదికలపై మాత్రం రుణమాఫీ పూర్తి చేశామని చెప్పుకోవడం సరైనది కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో రుణమాఫీ కాక లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూ ఉంటే ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయాలనే సోయి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం విచారకరమన్నారు. ఆగస్టు 15 నాటికి రుణమాఫీ పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి ఇప్పటివరకు కూడా పూర్తి చేయలేకపోయిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులందరినీ బ్యాంకులలో రుణాలు తీసుకోండి మేము అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణం వరకు మాఫీ చేస్తామని నమ్మబలికి నేడు అధికారంలోకి వచ్చి రెండవ సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ఒకరికి రుణమాఫీ అయితే మరొకరికి కాలేదనే పరిస్థితి



నెలకొందని అయినా కూడా కొంతమంది మంత్రులు రుణమాఫీ పూర్తయిందని ప్రకటనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రెండు లక్షలు పైబడి రుణం తీసుకున్న రైతులు వారి పైబడి పైసలు వారి ఖాతాలలో బ్యాంకులలో చెల్లిస్తే వెంటనే వారి అకౌంట్లో రెండు లక్షలు జమ చేస్తామన్న ముఖ్యమంత్రి మాటలు నేటికీ రాష్ట్రంలోని ఏ బ్యాంకులో అమలు కాలేదని ఆయన విమర్శించారు. రైతులు బ్యాంకులలో డబ్బులు చెల్లించి నెలలు గడుస్తున్నా వారి అకౌంట్లో పైసలు జమ కాకపోవటం బాధాకరమని పేర్కొన్నారు. అనంతరం మండల రైతు సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎడ్ల అంజన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉద్దోజు సూర్యనారాయణ, మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, ప్రధాని సైదులు, రైతు సంఘం నాయకులు పోకల ఆంజనేయులు, షేక్ నభి, ఏఐవైఎఫ్ నాయకులు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీపీ ఆపరేటర్ ,వెయిట్ మిషన్ అందజే

*నేరేడుచర్ల మార్చి 11 ప్రభాతవార్త*

ఉచితవైద్యశిబిరాలునిర్వహించడానికి దోహదపడే బీపీ ఆపరేటర్, వెయిట్ మిషన్ ను మంగళవారం పీఎం జిఎఫ్ లయన్ రేపాల మదన్మోహన్ నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ను సందర్శించి అందజేశారు, ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు లుమాట్లాడుతూ ఇటీవల క్లబ్ చేపట్టిన పలు వైద్య శిబిరాలలో ప్రాథమికంగా అవసరమయ్యే ఇట్టి బిపి ఆపరేటర్ వేయింగ్ మిషన్ క్లబ్ కు అందించాల్సిందిగా కోరగా వెంటనే స్పందించి వాటిని క్లబ్ కు అందించిన రేపాల మదన్మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ రావు గుండా సత్యనారాయణ, సభ్యులు చింతకుంట్ల పూర్ణ చంద్ర రెడ్డి తక్కెళ్ళ నాగార్జున లయన్ డిస్ట్రిక్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు



# విద్యార్థుల మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

*నేరేడుచర్ల, మార్చి 11 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో 83 మంది విద్యార్థులు గురుకులాల్లో మృతి చెందారని దానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొమ్రరాజు వెంకట్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి లేక పోవడంతో రాష్ట్రంలోని విద్యాసంస్థలు, గురుకులాలపై సరైన పర్యవేణ లేక చాలా మంది విద్యార్థుల ప్రాణాలు పోతున్నాయని అన్నారు. మృతి చెందిన విద్యార్థినీ, విద్యార్థుల కుటుంభాలను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పంధించి వెంటనే గురుకులాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు అండగా నిలవాలని కోరారు.




# అంగన్వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలి

*మేళ్లచెరువు మార్చి 11 ప్రభాతవార్త*




మండలకేంద్రమైన మేళ్లచెరువులోగల 1వ అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు లేకుండా చూడాలని, చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారములను సక్రమంగా అంది ంచాలని అన్నారు. స్థానిక వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ప్రతినిత్యం అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌తోపాటు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు మార్చి 11 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనం గా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్,సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు, కార్మికులు ప్రతి నిమిషం భద్రతా సూత్రాలను పాటించాలి

## - డిప్యూటి ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి

*మేళ్లచెరువు మార్చి 11 ప్రభాతవార్త*




స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ ప్రాంగణంలో మంగళవారం జరిగిన 54వ జాతీయ భద్రతా వారోత్సవ ముగింపు కార్యక్రమాల సభలో డిప్యూటి ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు అందరు ప్రతిరోజు ప్రతి నిమిషం భద్రతా సూత్రాలను పాటించాలని కోరారు. పరిశ్రమలలో జీరో యాక్సిడెంట్ పాటించాలని, ఒక్క ప్రమాదం కూడా జరగకుండా శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. కేంద్ర నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ వారు ఇచ్చిన స్లోగన్ వికసిత్ భారత్ భారతదేశ అభివృద్ధి, భద్రత, శ్రేయస్సు దేశ అభివృద్ధికి అత్యంత ముఖ్యమని అన్నారు. వికసిత్ భారత్ స్లోగన్ గురించి సుదీర్ఘంగా వివరించారు. మై హోం అ వలంబిస్తున్న భద్రతా నియమాలను అభినందించారు. భద్రతా సూత్రాల, భద్రతా నియమాల గురించి ప్రదర్శించిన నాటక ప్రదర్శనను అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన పలు కార్యక్రమాలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ అధికారులు శ్రీనివా సరావ ు,ఉత్త మ్‌సింగ్, సూర్యనారాయణ,డాక్టర్ నాగేశ్వర రావు,వేణ ునాయుడ ు,కిషన్,నవీన్‌తోపాటు ఉద్యోగులు,కార్మికులు, కుటుంబాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దీక్ష భవన్ నిర్మాణానికి విరాళం అందజేత

తుర్కపల్లి, మార్చ్ 11 ప్రభాతవా



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో గల శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం ఆవరణలో నిర్మిస్తున్న దీక్ష భవన్ కు గ్రామానికి చెందిన గుజ్జ మనోహర్ 12,500 రూపాయల విరాళాన్ని నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దీక్ష భవన్ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దీక్ష భవన్ నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు

## పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేత

...ఆలేరు మార్చి 11 ప్రభాతవార్త



ఆలేరు పట్టణం జిల్లా ప్రజా పరిషత్ బాయ్స్ హై స్కూల్లో 2001 2002 ఎస్ఎస్సి బ్యాచ్ చదివిన విద్యార్థులు తన తోటి చదివిన ఎమ్మె బాలకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి 61 600 /రూపాయలు అతని కూతురు ఎమ్మె శ్రీవల్లి పేరుపై సుకన్య సమృద్ధి యోజన పథకంపై జమ చేసి ఎమ్మె శ్రీవల్లి కి అందజేశారు. ఈ కార్యక్రమ లో పంతం కృష్ణ, ఆలేటి అజయ్ కుమార్, కళ్లెం జితేందర్, ఎండీ హకీమ్, బండ్రు సిద్దులు, గంజి వెంకటేష్, గంజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అటెండర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

తుర్కపల్లి, మార్చ్ 11 ప్రభాతవా



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు అటెండర్ పోస్ట్ ఖాళీని అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు మండలంకు సంబంధించిన స్థానికులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి వి మాలతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ అటెండర్ పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, 18 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాల లోపు మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు ఈనెల 11 నుండి 13వ తేదీ సాయంత్రం వరకు తగిన ధ్రువీకరణ పత్రాలను జతపరచి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అందజేయాలని కోరారు.

## ఎండిపోయిన పంటలను పరిశీలించిన సిపిఐ బృందం

రాజపేట, మార్చి 11 ప్రభాతవా

రాజపేట మండలం కురారం గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను మంగళవారం సిపిఐ బృందం పరిశీలించింది. మండల శాఖ కార్యదర్శి చెవుల లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆ గ్రామంలో అన్ని బోరు బావులు భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, దాదాపు ఒక్కొక్క రైతుకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టారని లింగం చెప్పారు. ఈ మండలంలో గొలుసుగట్టు చెరువుల ద్వారా చెరువులకు కొండేరు చెరువు రెడ్డి చెరువు సింగారం గ్రామంలో రెడ్డిగూడెం చెరువు ఈ రెండు చెరువుల నింపుకొని ఈ మండలంలో గొలుసుకట్టు చెరువులను నింపితే ఇవాళ రైతులకు ఎంతో మేలు జరిగేదన్నారు. రోజురోజుకు కొన్ని వందల ఎకరాల భూములు ఈ మండలంలో ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. తక్షణమే నీళ్లను ఈ మండలానికి తరలించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందా ఐలయ్య పెంటపర్తి రవీందర్ రెడ్డి జూకంటి రజనీకాంత్ నంద వీరేశం రాగుల నరేష్ ఎర్రగుంట సంజీవ జంగా అంజయ్య పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

తుర్కపల్లి, మార్చ్ 11 ప్రభాత వా

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన పలువురిని అలరించింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాలతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రీనివాసు లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థులో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని అలాగే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, తల్లిదండ్రులను కోరారు మండలంలోని ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు చదువులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో తమ నైపుణ్యాన్ని రూపొందించుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, సత్యం ,స్వరూప రాణి ,మంజుష రాణి, పి ఆర్ టి యు అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జన్నెపల్లి అరుణ ,ఉపాధ్యాయులు రాధిక, మీనాదేవి, రజియా సుల్తానా, రాజశేఖర్, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బీర్ల ఐలయ్య సహకారంతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

.. రాజాపేట, మార్చి 11 ప్రభాతవా



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఎన్.ఆర్.ఇ.జి.యస్. నిధులలో నుండి రూ. 15 లక్షల విలువైన సిసి రోడ్ల పనులను మంగళవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, తాజామాజీ ఎంపీటీసి బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, తాజామాజీ సర్పంచ్ గడిపెల్లి శ్రావణ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రటరీ బల్ల యాదేష్, రాజాపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్, కటకం గణేష్, కలకుంట్ల సంపత్, బత్తెమ్ బాలరాజు, కుడుదుల బాలనర్స్, అదువు భాస్కర్, చల్లూరు చిన్నపోశయ్య, కొన్నెరమచంద్రం, బతెం అశోక్, తమ్మలి అశోక్, వందే శ్రీను, తమ్మలి పెద్దిరాజు, రఘునాథపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన మాజీ టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కం చర్ల శ్రీనివాస్ రెడ్డి

రాజాపేట, మార్చి 11 ప్రభాతవా



రాజపేట మండలం టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ రామచంద్రయ్య పార్టీ కండువా కప్పి భువనగిరిలో ఆహ్వానించగా మంగళవారం రాజపేట మండల బిజెపి అధ్యక్షులు మేకల రమేష్ ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శ్రీనివాసరెడ్డి అనుచరులతో పాటు బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## డి. బి. ఎల్. ఆటోమొబైల్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

రాజాపేట, మార్చి 11 ప్రభాతవా



రాజాపేట మండలం నమిళ క్రాస్ రోడ్ వద్ద మంగళవారం డి బి ఎల్ ఆటోమొబైల్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవికాలంలో ప్రయాణికుల కు దాహార్తి తీర్చేందుకు నేమిల క్రాస్ రోడ్ వద్ద నూతనంగా ప్రారంభించిన డిబిఎల్ ఆటోమొబైల్స్ యజమాని దొంకెన సంపత్ గౌడ్ ఏర్పాటు చేశారు. వేసవికాలం చాలా మంది ప్రయాణం చేస్తూ దాహంతో ఇబ్బంది పడుతున్నారని వారి దాహం తీర్చడానికి (చలివేంద్రం )ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోబీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్,రాజాపేట ఎస్. ఐ అనిల్ కుమార్, బిజెపి మండల ఉపాధ్యక్షులు మాయకోటి రాజు, శక్తి కేంద్రం ఇంచార్జ్ కుమ్మరి లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ కోయ ఉపేందర్, మాజీ వార్డ్ సభ్యులు మంత్రి రాజు, పండుగ బాబు, వెంకటి మల్లయ్య, నేమిల రాజపేట గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

## నిరు పేద విద్యార్థికి ఆర్థిక సాయం

రాజాపేట, మార్చి 11 ప్రభాతవా



ఉత్తమ విద్యార్థి భూక్య ప్రసాద్ కు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ మంగళవారం ఆర్థిక సాయం చేశారు. పుట్టగూడెం గ్రామం చెందిన భూక్యా ప్రసాద్ నాయక్ సిద్దిపేట ప్రభుత్వ పాఠశాల చదవుతున్నాడు. తనకు అమ్మ నాన్న చిన్న తనంలో చనిపోయారు.సిద్దిపేటలో హాస్టల్ ఉంటూ కేలో ఇండియా ఆకడామీలో శిక్షణ పొందుతున్నాడు. ఇటీవల జరిగిన 9వ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని అందులో టైమ్ ట్రాయల్ 6 కిలోమీటర్లు సిల్వర్ మెడల్,మాస్ స్టార్ట్ 10 కిలోమీటర్లు గోల్డ్ మెడల్ సాధించాడు.మోంటెన్ బైక్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 28 నుండి 31 వరకు జరుగు పోటీలకు తెలంగాణ నుండి భూక్య ప్రసాద్ నాయక్ ప్రతినిత్యం వహిస్తున్నాడు. హర్యానా లో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటాడని కోచ్ సంజీవ్ తెలిపాడు .అతనికి ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉండడంతో సైక్లింగ్ కి కావాల్సిన సైకిల్ షూస్ జెర్సీ హెల్మెట్ మొత్తం రెండు లక్షల రూపాయల వరకు అవసరమున్నాయి . ప్రసాద్ అనాథ కావడంతో, అతని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో సాయం చేయాలని రాంజీ నాయక్ కోరుతూ తన వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం రూ. 5000/ చెసి శాలువాతో సన్మానించి మిఠాయి పంపిణీ చేశారు . దాతలు ఎవరైనా ఉంటే 96400 41237 నెంబర్ కి ఫోన్ పే చేసి మెసేజ్ ప్రసాద్ అని పోస్ట్ చేయాలని రాంజీ నాయక్ కోరారు. ఇలాంటి సమయంలో చేసిన సహాయం తన జీవితంలో ప్రసాదు మర్చిపోలేదని రాంజీ నాయక్ తెలిపారు.

# సమస్యల పరిష్కారం లో కలెక్టర్ కృషి అభినందనీయం




## సమస్యల పరిష్కారం లో కలెక్టర్ కృషి అభినందనీయం

ప్రభాతవార్త :నడిగూడెం(సూర్యాపేట)



33 జిల్లాలలో ఏ కలెక్టర్ చేయని విధంగా ఎస్సీ ,ఎస్టీల సమస్యల పరిష్కారంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే నెంబర్ వన్ అని ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ల్యాండ్, సర్వీస్ మరియు అట్రాసిటీస్ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల మరియు షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమస్యల పరిష్కారంలో కలెక్టర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు పై జిల్లా అధికారులతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు చర్చించారు.రాష్ట్రంలో ఏ జిల్లా కూడా శాఖల వారిగా ఎస్సీ ఎస్టీ సంక్షేమంపై కమిషన్ చైర్మన్ కు పిపిటి ద్వారా ఎస్సీ ఎస్టీలకు అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించడం రాష్ట్రంలో మరెక్కడ జరగలేదని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. జిల్లా లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ పనితీరును చైర్మన్ కొనియాడారు. సమావేశ అనంతరం ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య ,సభ్యులు రాంబాబు నాయక్ ,జిల్లా శంకర్, కే. నీలాదేవి, లక్ష్మీ ్రనారాయణ, జిల్లా కలెక్టర్ తేజస్ ను ఘనంగా సన్మానించారు. కలెక్టర్ పనితీరుపై సభ్యులు కలెక్టర్కు అభినందనలు తెలిపారు.

# ఈనెల 16న తుంగతుర్తిలో జరిగే కాంగ్రెస్ కృతజ్ఞత సభను జయప్రదం చేయండి

## ఎమ్మెల్యేమందుల సామేలు

తుంగతుర్తి మార్చి 11 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసిన బీసీ కులగనన తో పాటు ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ఈనెల 16న నియోజకవర్గ కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం చేయనటువంటి బీసీ కులగనన. ఎస్సీలో ఏ బి సి డి వర్గీకరణ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దేశానికి దిక్సూచి లాంటిదని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో హత్యలు. దౌర్జన్యాలు. భూకబ్జాలు. మోస పూరిత విధానాలు చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించారని అన్నారు. దీంతో ప్రజలు విసిగిపోయి ఫాసిస్టు ప్రభుత్వాన్ని దించి ప్రజా ప్రభుత్వా నీ ఎంచుకున్నారని అన్నారు. చేవెళ్ల. వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఉన్నామని అందులో భాగంగానే ఏబిసిడిలో వర్గీకరణ. కులగనన చేసి చూపించామని అన్నారు. దీని ప్రకారంగా ప్రభుత్వ ఉద్యోగాలలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలు కల్పిస్తామని అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కుల గణన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ. 200 యూనిట్ల ప్రతి ఇంటికి ఉచిత కరెంటు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా కల్పించామని అన్నారు. . కేతిరెడ్డి కాలువ మరమ్మతుల కోసం 13 కోట్లు నిధులు మంజూరు చేశానని అదేవిధంగా తిరుమలగిరి మండల కేంద్రంలో 200 కోట్ల తో ఇంటిగ్రేషన్ స్కూలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు కృతజ్ఞత సభను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. తిరుమలగిరి తుంగతుర్తి మోత్కూర్. శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్.సోజు చామంతి. తీగల గిరిధర్ రెడ్డి నిర్మల విమల. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడిపాటి నరసయ్య. తుంగతుర్తి తిరుమలగిరి. నాగారం. మద్దిరాల. నూతనకల్లు. మోత్కూరు. అడ్డ గూడూరు. సాలి గౌరారం మండలాల అధ్యక్షులు గోవర్ధన్. నరేష్.తొడుసు లింగయ్య. అయిలమల్లు. నాగ సుధాకర్ రెడ్డి. శంకర్ రెడ్డి. నరేష్. కాంగ్రెస్ నాయకులు రేగటి రవి. కడియం పరమేశ్వర్. కొమ్ము జోహార్. చిరంజీవి. జ్యోతి. కాసర్ల గణేష్. గుడిపాటి వెంకటరమణ తో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అద్దంకికి ఎమ్మెల్సీ రావడం హర్షణీయం

తిరుమలగిరి మార్చి 11 ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ రావడం ఎంతో ఆదర్శనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు యామ గాని యాదగిరి అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అద్దంకి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు రాబోయే రోజుల్లో అద్దంకికి మంత్రి పదవి కూడా వస్తుందని అద్దంకి నాయకత్వంలో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలోపేతం అవుతుందని వారు అన్నారు ఇలాంటి నాయకునికి ఇలాంటి అవకాశం రావడం ఎంతో సంతోషమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో య మ గాని వీరే ష్ యమ గాని సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 లో ప్రతిభ చాటిన నాగార్జున పూర్వ విద్యార్థి

.నూతనకల్.. మార్చి 11 ప్రభాత వార్త..



మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో విద్యలభ్యసించిన మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన మందడి శ్యాంసుందర్ రెడ్డి మంగళవారం విడుదల చేసిన గ్రూప్2 పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి 63వ ర్యాంకును సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న శ్యాంసుందర్ రెడ్డి గ్రూప్1, సివిల్ పరీక్షలకు తర్ఫీదు పొందుతూ మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 63వ ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో పంచాయతీ సెక్రటరీ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన శ్యామసుందర్ రెడ్డి, గ్రూప్ 2 పరీక్షల్లో సైతం రాష్ట్రస్థాయి ర్యాంక్ ను సాధించడం పట్ల హర్ష వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఇదే స్థాయిలో సివిల్,గ్రూప్ వన్ ఫలితాల్లో విజయం సాధించి లక్ష్యం నెరవేర్చుకోవాలని వారు ఆకాంక్షించారు.

## అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలను వెంటనే పూర్తి చేయాలి

మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఎస్సి కమ్యూనిటీహాల్, గ్రామపంచాయతీ భవనం,హెల్త్ సెంటర్ భవనాలను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్ కోరారు. సిపిఎం అద్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపోరులో భాగంగా గత రెండు రోజుల నుండి తడకమళ్ల గ్రామంలో సర్వే నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం అసంపూర్తిగా ఉన్న భవనాలను పరిశీలించామని, ప్రభుత్వ భవనాలను స్లాబ్ లెవల్ వరకే నిర్మించి వదిలేశారని,దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే అధికారులు అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలను పూర్తి చేయాలన్నారు.గ్రామంలో ప్రత్యేకాదికారుల పాలన అస్తవ్యస్తంగా మారిందని, సంబంధిత అధికారులు పట్టించుకునే నాధుడే కరువైయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు జిల్లా నగేష్, చినగాని సైదమ్మ, మాజీ సర్పంచ్ వెంకటయ్య, శాఖ కార్యదర్శులు అశోక్, శ్రీను, వెంకటయ్య, సైదులు, సోమయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను సన్మానించిన ఐలయ్య యాదవ్

సంస్థాన్నారాయణపురం, మార్చి 11 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఎన్నికైన నల్లగొండ జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి అయిలయ్య యాదవ్ నివాసంలో ఐలయ్య యాదవ్-సంతోష దంపతులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా సత్యం మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం, సిపిఐ రాష్ట్ర నాయకుల కృషి ఫలితంగానే తాను ఎమ్మెల్సీగా ఎన్నికయ్యానని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో కరంటోతు శ్రీరామ్, తిరుపారి వెంకన్న, కైలాష్, గోపి, జినుకల లింగస్వామి, రాంసింగ్, అకిలేష్ తదితరులున్నారు.



## సత్తిరెడ్డి వర్ధంతి వేడుకలను జయప్రదం చేయండి

సంస్థాన్నారాయణపురం, మార్చి 11 ప్రభాతవార్త



సంస్థాన్నారాయణపురం లచ్చమ్మగూడెంలో ఈ నెల 12న నిర్వహించే మందడి సత్తిరెడ్డి 32వ వర్ధంతి వేడుకలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ పిలుపునిచ్చారు. మంగళవారం లచ్చమ్మగూడెంలో వర్ధంతి వేడుకల ఏర్పాట్లను ఆయన ఆ పార్టీ నాయకులు మందడి అమరేందర్రెడ్డి, గూడె అచ్చయ్య, కొర్ర సర్వన్లతో కలిసి ఆయన పరిశీలించారు. అధిక సంఖ్యలో ప్రజలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# కస్తాల శ్రావణ్‌కుమార్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 11 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ యువజన, ఎస్సీ సెల్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ కస్తాల శ్రావణ్‌కుమార్ అకాల మరణం కా ంగ్రెస్ పార్టీకి తీరని లోటని భారీనీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మృతి చెందిన కస్తాల శ్రావణ్‌కుమార్ పార్థీవదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలలువేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రావణ్‌కుమా ర్ మరణించాడనే వార్త తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యానని ఆవేదన వ్యక్తం చేస్తూ పేర్కొన్నారు. శ్రావణ్‌కుమార్ నిబద్ధత కలిగిన కార్యకర్తగా, నాయకుడిగా పార్టీ అధికా రంలో ఉన్నా లేకున్నా కష్టపడి పనిచేసేవాడని గుర్తు చేశారు. ఎంతో రాజకీయ భవిష్యత్ ఉన్న శ్రావణ్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం చాలా బా ధాకరమని అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ పార్టీపరంగా, ప్రభుత్వపరంగా కుటుంబానికి అండగా ఉంటామని, తమ సహాయ సహకారాలు అందజేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి,ఐఎన్‌టి యుసి రాష్ట్ర కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్,పట్టణ కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు,శివ రాంయాదవ్, అజీజ్‌పాష ా,మనూ ్ర్‌అలీ,సైదామేస్త్రీ,మేళ్లచెరువు ముక్కంటి,బచ్చలకూరి బాబు,చిట ్యాల అమర్‌నాథ్‌రెడ్డి,అట్లూరి మంజు ల,గూడెపు శ్రీనివాస్,లచ్చుమళ్ల నరి ్సంహారావు,సమ్మెట సుబ్బరాజు,కస్తాల శరత్,కోలపూడి యో హాన్,సోమగాని కృష్ణ,తేజావత్ రవినాయక్,సైదులునాయక్,బిక్కన్‌సా బ్,ఐల వెంకన్నగౌడ్,చింతిర్యాల నాగయ్య,మంద వెంకటేశ్వరు ్ల,ఎస్‌కె.అలీ,అలాగే సిపిఐ పార్టీ నాయకులు యల్లావుల రాములు,గుండు వెంకటేశ్వర్లు,జడ శ్రీనివాస్,యల్లావుల రమేష్,సోమగాని కృష్ణ,జక్కుల రమణ,అడ్వకేట్ బాలాజీ,సిపిఎం నాయకులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం,వట్టెపు సైదులు,పోసనబోయిన హుస్సేన్, ఇందిరాల త్రివేణి,పాశం వెంకటనారాయణ,వీరబాబు,శీల ం వెం కన్న,రేపాకుల వెంకన్న తదితర పార్టీల నాయకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నారు.

## భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు

*మఠంపల్లి. మార్చి 11 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్షీ ్మనరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తులు ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందేందుకు ఆలయ ప్రాంగణంలో, ఆలయ పరిసరాలలో చలువ పందిల్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్ కుమార్, మట్టపల్లి రావు ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని వేసవికాలం దృష్ట్యా ఎండ వేడిమి నుండి తట్టుకునేందుకు ఆలయ ప్రాంగణం తో పాటు పరిసరాలలో చలువ పందిల్లు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

## డిపిఓ ను కలిసిన జిల్లా కారోబార్ బిల్ కలెక్టర్లు

*గరిడేపల్లి, మార్చి 11, ప్రభాతవార్త :*

జిల్లా పంచాయతీ అధికారి యాదగిరిని సోమవారం జిల్లా కారోబార్ బిల్ కలెక్టర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డిపిఓ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు కారోబార్ బిల్ కలెక్టర్ల సంఘం తెలిపింది. కార్యక్రమంలో కారోబార్ బిల్ కలెక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షులు తన్నీరు వెంకన్న, గరిడేపల్లి మండల అధ్యక్షులు కొండ సైదులు గౌడ్, గోపగాని సత్యం, బాధే గోపాలకృష్ణ, రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ టు లో 141 ర్యాంక్ సాధించిన వెలిదండ వాసి

*గరిడేపల్లి, మార్చి 11, ప్రభాతవార్త :*



గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన అనంత సుమన్ సోమవారం విడుదల చేసిన గ్రూప్ టు ఫలితాల్లో 141 వ ర్యాంకును సాధించారు. మండలంలోని వెలిదండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన అనంతు సుమన్ 2019లో డీఎస్సీ లో ఓపెన్ క్యాటగిరిలో ఎస్ జి టి ఉద్యోగాన్ని పొందారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నత చదువుల కోసం గ్రూప్ 2 పరీక్ష రాయగా ఈ ఘనత సాధించాడు. సుమన్ 141 ర్యాంకును సాధించడం పట్ల వెలిదండ గ్రామానికి చెందిన గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, హర్షం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ దీక్ష మాల ధరించిన నరహరిని సన్మానించిన నాయకులు

*గరిడేపల్లి, మార్చి 11, ప్రభాతవార్త*



:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడని తెలంగాణ బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ అన్నారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో అంబేద్కర్ దీక్ష మాల ధరించిన నందిపాటి నరహరి నీ గ్రామంలోని యువకుల ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం సన్మానించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దీక్ష మాల ధరించటం గొప్ప వరమన్నారు. ప్రతి మనిషికి కుల, మత, ధనిక, పేద, లింగ బేధం లేకుండా సమాన హక్కులు ఉండాలని పోరాడి ఆ హక్కులను సాధించడంలో రాజ్యాంగం రచన ద్వారా అంబేద్కర్ సఫలీకృతులయ్యారని పేర్కొన్నారు. తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు, పూలే అంబేద్కర్ ఆశయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో మాదిని రామ్మూర్తి, మెడిసిన మెట్ల కేశవ్, రామ్ మధు, కుర్రి శివ, నందిపాటి రమేష్, సతీష్, నవీన్, నాగరాజు, పల్లి, గౌస్, రాజేష్, బిక్షం, వీరబాబు, ఘని, వాసు, రవి, ఏసు, లింగస్వామి, శ్రవణ్, నరేష్, సందీప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తీర్మానం తుంగలో తొక్కి పాము కుంటలో యదేచ్చగా 12 బెల్ట్ షాపులు

*రాజాపేట మార్చి 11ప్రభాతవార్త*

రాజపేట మండలం పాముకుంట గ్రామంలో 12 బెల్ట్ షాపులు ఏదేచ్ఛగా నడవడంతో ప్రజలు ఆర్థికంగా ఆరోగ్యపరంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని బిజెపి నాయకులు రంగా నరేష్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులకు వివరాలు చెబుతూ వారం రోజుల క్రితం గ్రామంలో చేసుకొన్న ఏకగ్రీవ తీర్మాణ ప్రకారం ఒక బెల్ట్ షాప్ కూడా ఉండొద్దని అనుకోగా కొందరు బెల్టు షాపు నిర్వహిస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారన్నారు. దీంతో 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో ప్రజలు ఆర్థికంగా ఆరోగ్యాంగా నష్టపోతున్నారని గ్రామంలో ప్రశాంతి వాతావరణం నెలకొందని వెంటనే ఎక్సైజ్ అధికారులు స్పందించాలని కోరారు

## కుర్రారం గ్రామంలో ఎండిపోయిన పంటలను పరిశీలించిన సిపిఐ బృందం

*రాజపేట, మార్చి 11ప్రభాతవార్త*

రాజపేట మండలం కురారం గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను మంగళవారం సిపిఐ బృందం పరిశీలించింది. మండల శాఖ కార్యదర్శి చెవుల లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆ గ్రామంలో అన్ని బోరు బావులు భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, దాదాపు ఒక్కొక్క రైతుకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టారని లింగం చెప్పారు. ఈ మండలంలో గొలుసుగట్టు చెరువుల ద్వారా చెరువులకు కొండేరు చెరువు రెడ్డి చెరువు సింగారం గ్రామంలో రెడ్డిగూడెం చెరువు ఈ రెండు చెరువుల నింపుకొని ఈ మండలంలో గొలుసుకట్టు చెరువులను నింపితే ఇవాళ రైతులకు ఎంతో మేలు జరిగేదన్నారు. రోజురోజుకు కొన్ని వందల ఎకరాల భూములు ఈ మండలంలో ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. తక్షణమే నీళ్లను ఈ మండలానికి తరలించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందా ఐలయ్య పెంటపర్తి రవీందర్ రెడ్డి జూకంటి రజనీకాంత్ నంద వీరేశం రాగుల నరేష్ ఎర్రగుంట సంజీవ జంగా అంజయ్య పాల్గొన్నారు.

## గంజాయి బెల్ట్ షాపులు అక్రమ ఇసుక రవాణాపై దృష్టి

*)మధిర మార్చి 11 ప్రభాతవార్త*

మధిర పరిధిలో అక్రమ వ్యవహారాలపై చట్ట పరిధిలో కొరడా ఝులిపిస్తున్నామని మధిర పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ ట్రైన్ ని ఐపీఎస్ కొట్టే రిత్విక్ సాయి తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, మధిర పట్టణ పరిధిలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించడంతోపాటు, ఇసుక తోలకాలు కొనసాగుతున్నాయని అన్నారు. అనుమతి లేని ప్రాంతాల నుండి ఎడ్లబండ్ల ద్వారా, ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించడం నేరమని అన్నారు. అలాగే పట్టణంలో అనుమతి పొందిన మద్యం దుకాణాల కంటే ఐదు రెట్లు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని, వీటి వలన సామాన్య జీవనానికి అసౌకర్యంగా మారిందని అన్నారు. వీటితోపాటు గంజాయి విక్రయాలు సేవనం కొనసాగుతున్నట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో వీటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి చర్యలు చేపడుతున్నామని రిత్విక్ సాయి తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలను నడుపుతున్నారని, మైనర్లకు వాహనాలను ఇవ్వరాదన్న నిబంధనలను ఉల్లంఘించి వ్యవహరించడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని నిలువరించేందుకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాలు తనిఖీలను చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్ నేరాలు పెరిగిపోతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండడంతో పాటు, తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. దీని ద్వారా నేరస్తులు బ్యాంకు ఖాతాల నుండి బదలాయించిన మొత్తాలను రికవరీ చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.అలాగే ప్రత్యేకించి కొంతమంది వ్యక్తులు ఎటువంటి గుర్తింపు లేకపోయినా మీడియా ప్రతినిధులుగా వ్యవహరిస్తూ, నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఇటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారుచట్ట పరిధిలో నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించకుండా కొనసాగే అన్ని అంశాలపై ప్రత్యేకమైన దృష్టి సారించడం జరుగుతుందని, నిబంధనలను అతిక్రమించి వ్యవహరించే వారిపై చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పైరవీలకు తావివ్వకుండా పట్టణంలో శాంతిభద్రతలను పరిరక్షి ంచే చర్యలను చేపట్టినట్లు తెలిపారు. బెల్ట్ షాపులు గంజాయి, అక్రమ ఇసుక, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదుల మేరకు చేపడుతున్న చర్యలకు పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు సహకరించి, వారికి తెలిసిన సమాచారం అందించి తోడ్పాటునందించాలని ట్రైనీ ఐపీఎస్ రిత్విక్ సాయి కోరారు. ఈ సమావేశంలో ఎస్సై చంద్రశేఖర రావు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

*భువనగిరి రూరల్ మార్చి 11 ప్రభాతవార్త :*



పట్టణ కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులను మంగళవారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఎన్నో సంవత్సరాల పోరాటాన్ని గుర్తించి కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చారని, పేదల పక్షాన పోరాడుతామని హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ మెంబర్ కోళ్ల బిక్షపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజు, మట్ట ఆంజనేయులు, మంగు నరసింహారావు, బుగ్గ దేవేందర్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారమందిస్తాం

## -పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త*




తమకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజంలో తమకంటూ ఒక గుర్తింపును తీసుకొచ్చిన దేవాలయం లాంటి పాఠశాలఅభివృద్ధికి సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులు ఉపేందర్, చాంద్‌పాషా, కళింగరాజు, నాగరాజులు అన్నారు. 2004-2005 విద్యా సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాద్గార్‌పల్లిలో పదవ తరగతి విద్యనభ్యసించినపూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి తాము ఏదో చేయాలనే సంకల్పంతో పాఠశాలకు అత్యవసరమైన రెండు రూ.12వేల విలువ గల బీరువాలను బహుకరించినట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుమండల విద్యాధికారి బాలునాయక్ మాట్లాడుతూ పాఠశాలపై తనకున్న అభిమానికి గుర్తుగా పూర్వ విద్యార్థులు ముందుకొచ్చిఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ప్రవీణ్, సునిత,ఇందిరమ్మ, పిడి బాల్తి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్ఓ జన్మదిన వేడుకలు

*తుర్కపల్లి ,మార్చి 11 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు, శాలువాతో ఘనంగా సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో సింగం వెంకటేశం, పెండెం రవి, యాద గిరిగుట్ట రాజు, పెండెం శ్రీనివాస్ ,పత్తిపాటి రమణాకర్, మన్నే చంద్రమోళి, జూపల్లి బాలకృష్ణ ,గుజ్జ మనోహర్, కర్రె రాజకుమార్, ఆరే నరసింహులు, చిలువేరు రవి, అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

*భువనగిరి మార్చి 11 ప్రభాతవార్త:*

మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్య కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవమును పురస్కరించుకొని జిల్లా స్థాయి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపు, మహిళా సంఘాల ద్వారా సాధించిన ప్రగతి, బ్యాంక్ స్త్రీనిధి ద్వారా తీసుకున్న లోను తిరిగి చెల్లించుట , మొదలగు అంశాలలో యాదాద్రి జిల్లా ముందంజలో ఉందన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, పురుషులతో పాటు స్త్రీలు కూడా అన్ని రంగాలలో ముందు ఉంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు



రేణుక, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ , జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ లు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ లు , స్త్రీనిది సిబ్బంది, జిల్లాలోని మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగు మందుల విక్రయాలను పారదర్శకంగా చేపట్టాలి

## -గడవు తీరిన..రూ.1.97లక్షల విలువైన మందులు సీజ్

## -నల్లగొండ విజిలెన్స్ సిఐ గౌస్

*మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త*



రైతులకు విక్రయించే పురుగుమందుల విక్రయాల్లో పారదర్శకతను పాటించాలని నల్లగొండ విజిలెన్స్ సిఐ ఎస్.కె.గౌస్ తెలిపారు. మంగళవారం పట్టణ శివారులోని నందిపహాడ్, రవీంద్రనగర్‌కాలనీలో గల లక్ష్మీవెంకటేశ్వర ఫర్టిలైజర్స్, రైతు అగ్రోసేవ ఎరువులపురుగు మందుల దుకాణాలలో విజిలెన్స్ అధికారులు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట ్లాడుతూ రైతులకు అవసరం లేని పురుగు మందులను బలవంతంగా విక్రయించవద్దన్నారు. విజిలెన్స్ సాదారణ తనిఖీల్లోగడువు మీరిన రూ.1.97లక్షల విలువైన పురుగు మందులను గుర్తించి సీజ్ చేసి యాజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. షాపు యాజమానులు నర్సింగ్ అనిల్‌కుమార్, నీరుడు కృష్ణవేణిలపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ హెడ్‌కానిస్టేబుల్ బోయ నర్సింహ్మారెడ్డి, మండల వ్యవసాయాధికారిదీరావత్ సైదానాయక్, విస్తరణ అధికారి షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ఎఐ రీజినల్ కార్యాలయం ముందు ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ధర్నా

*చౌటుప్పల్, మార్చి 11 ప్రభాతవార్త*



ట్రిపుల్ ఆర్ ఉత్తర భావగంలో ఔటర్ రింగ్ రోడ్డుకు 25 నుంచి 28 కిలో మీటర్ల పరిధిలో భూ సేకరణ చేపట్టడంతో మున్సిపాలిటీలు, హెచ్ఎండిఎ లే అవుట్లు పూర్తిగా దెబ్బతింటున్నాయిన, దక్షిణ భాగంలో మాదిరిగా ఔటర్ నుంచి 40 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపట్టి రోడ్డు విస్తరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైద్రాబాద్‌లోని ఎన్‌హెచ్ఎఐ రీజినల్ ఆఫీసర్‌కు ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల కమిటీ ప్రతినిధులు విన్నవించారు. ఈ సదంర్భంగా ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసిత ఐక్య వేధిక కన్వీనర్ చింతల దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసిన తర్వాత దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగంలో డిపిఆర్‌ఓలు తప్పుల తడకగా ఉన్నాయని, రీ సర్వే చేసి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం, ఎన్‌హెచ్ఎఐ అధికారులను కోరిన సందర్భంగా వెంటనే రీ సర్వే చేసి తమకు న్యాయం చేయాలన్నారు. ట్రిపుల్ ఆర్‌కు కేవలం 28 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపట్టడం వల్ల ముఖ్యంగా మున్సిపాలిటీలు అయిన చౌటుప్పల్, భునగిరి, గజ్వేల్, తూప్రాన్, సంగారెడ్డిల్లో గతంలో పలు రకాలుగా భూములు కోల్పోయిన రైతులు, హెచ్ఎండిఎ అనుమతులతో ఏర్పాటు చేసిన వెంచర్లు, విలువైన భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఎకరాకు రూ.3 నుంచి రూ.5 కోట్ల వరకు విలువ చేసే భూములు నేడు రైతులు కోల్పోవడంతో తీవ్రంగా నష్టపోయారన్నారు. దక్షిణ భాగంలో చేపట్టిన విధంగా ట్రిపుల్ ఆర్‌కు 40 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతంగా సాగుతుందని, ఇటు మున్సిపాలిటీలు సైతం మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భూ సేకరణ చేయడం సులభంగా అవుతుందని, ప్రభుత్వం ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దూడల భిక్షం, భూ నిర్వాసితులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, మారుపాక లింగంగౌడ్, జాల వెంకటేశం యాదవ్, జంగయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, అంజయ్య యాదవ్, మైసయ్య యాదవ్, గుండెబోయిన గాలయ్య యాదవ్, పంకర్ల యాదయ్య యాదవ్, గంగనబోయిన వెంకటేశం యాదవ్, బల్కె మధు, బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, నాగవెల్లి దశరథగౌడ్, జనార్ధన్‌రెడ్డి, మెట్టు సుధాకర్‌రెడ్డి, కొప్పుల యాదిరెడ్డి, మాడుగుల యాదగిరి, వల్లూరి బోగయ్య, మంద శేఖర్‌రెడ్డి, గంగదేవి నరసింహా, సాధనబోయిన స్వామి యాదవ్, గజ్వేల్ రైతులు జోసెఫ్, తొర్రి మల్లేశం, గౌరారం రాజు, ఉప్పు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆల్పాహారం పంపిణీ

*నేరేడుచర్ల మార్చి 11 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జగిని సురేష్ లక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం సుమారు 250 మందికి ఆల్పాహారాన్ని పంపిణీ చేశారు ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి లు మాట్లాడుతూ నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో పేద ప్రజలకు అల్పాహార కార్యక్రమం నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు, ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎస్ కె యూసుఫ్ డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గుండా సత్యనారాయణ రాచకొండ శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, క్లబ్ సభ్యులు భువనగిరి అంజయ్య చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి చిత్రం విశ్వనాథ్ చిలక రాజు శ్రీను మూలగుండ్ల వెంకటరెడ్డి బసవ కోటేశ్వరరావు ఉపాధ్యాయులు రౌత్ సత్యనారాయణ రిటైర్డ్ టీచర్ పోతుగంటి సత్యనారాయణ బాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు



# ఎల్‌అర్‌ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త*

లే అవుట్ రెగ్యులైజరేషన్ లేని ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయవద్దని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ మీటింగ్‌హాల్‌లో జరిగిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్స్, టౌన్ ప్లానర్స్ సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈనెలాఖరు వరకు ఎల్‌అర్‌ఎస్ చేయించుకునేవారికి 25శాతం రాయితీ ఉందని, రిజిస్ట్రేషన్‌కు వచ్చే వారికి చెప్పాలని, చెల్లింపులు జరిగేలా చూడాలని, అప్పుడే రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు. ఎల్‌అర్‌ఎస్ అమలుకు పూర్తిగా సహకరిస్తామని సబ్ రిజిస్ట్రార్ బాలరాంయాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో టిపిఎస్ అంజయ్య ఉన్నారు. 31లోగా 25శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్‌అర్‌ఎస్) కింద ఇప్పటి వరకు 250 స్థలాల డాక్యుమెంట్స్ చేశామని, సుమారు రూ. 2.04 కోట్ల అదాయం వచ్చిందని కమిషనర్ యూసుఫ్ తెలిపారు. ఎల్‌అర్‌ఎస్ రాయితీపై తన



చాంబర్‌లో క్రమబద్ధీకరించిన సందర్భంగా మాట్లాడుతూ ఎల్‌అర్‌ఎస్ కోసం సుమారు 14,32న0 దరఖాస్తులు రాగా వాటిలో 576డాక్యుమెంట్స్‌కు సరైన అధారాలు చూపక, 33 తిరస్కరణకు, 4,112 ప్రొహిబిటెడ్ ఏరియా కింద ఉన్నాయని, 8143 స్పష్టంగాఉన్నాయన్నారు. 31లోగా 25శాతం రాయితీని సద్వినియోగం చేసుకొని క్రమబద్ధీకరించుకోవాలని కోరారు.

# దొంగతనం కేసులో నలుగురు నిందితుల అరెస్ట్

**- 7 కేసులు నమోదు**

**- గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు, హుజూర్‌నగర్‌లో దొంగతనాలు**

**- రూ.5 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.1లక్ష1 వేయి లు నగదు సీజ్**

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 11 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ డివిజన్‌లోని నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లితోపాటు హుజూర్‌నగర్‌లో దొంగతనానికి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.5 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.1 లక్ష 1 వేయి లు నగదు సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ నర్సింహ మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల్లో గత ఫిబ్రవరి నెలలో వరుస దొంగతనాల విషయం లో పోలీస్ అధికారులు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి మార్గదర్శకత్వంలో హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు, ఎస్ఐలు నరేష్, ముత్తయ య్య, రవీందర్, టెక్నికల్ సిబ్బంది ప్రత్యేకంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. దొంగతనం కేసుల్లో భాగంగా గరిడేపల్లి పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు



చిల్లర సురేష్, ఉరఫ్ చల్లా సురేష్, బత్తుల రాజు, చింతా నాగేశ్వరరావు ముగ్గురు నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారని తెలిపారు. ఇదే దొంగలు పాలకీడులో రెండుచోట్ల, నేరేడుచర్లలో ఒకచోట దొంగతనం చేసి రూ.3.05 లక్షల విలువగల 7.03 తులాల బంగారం, రూ.80 వేల నగదు దొంగిలించగా వారి నుంచి రికవరీ చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 3 సెల్‌ఫోన్లు, ఒక బైక్‌ను సీజ్ చేసి వారిపై 6 కేసులు నమోదు చేశామన్నారు. అయితే ఈ నిందితులు తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా రాత్రి, పగటిపూట దొంగతనాలు చేస్తారని తెలిపారు. నిందితుడు చల్లా సురేష్‌పై తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 64 కేసులు ఉన్నాయని, గతంలో ఆరు కేసుల్లో జైలు శిక్ష అనుభవించి ఉన్నాడని తెలిపారు. అలాగే మరో నిందితుడు బత్తుల రాజుపై రెండు తెలుగు రాష్ట్రాల్లో 9 కేసులు ఉన్నట్లు తెలిపారు. అలాగే హుజూర్‌నగర్ పట్టణంలో వివాహం జరుగుతున్న ఒక ఇంటిలో ఈనెల 7న మంటపాల పనికి వచ్చిన భీంశెట్టి ప్రదీప్ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఫంక్షన్‌హాల్ లో ఉండగా 17 గ్రాముల బంగారు గొలుసు, రూ.14 వేల నగదు దొంగతనం చేసినట్లు విచారణలో తేలిందన్నారు. సదరు కేసులో నిందితుడిని అరెస్ట చేసి కోర్టు కు రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కేసు విషయంలో దొంగలను పట్టుకోవడానికి కోదాడ డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి పర్యవేక్షణలో స్పెషల్ టీం సిఐ చరమందరాజు ఆధ్వర్యంలో కేసులను ఛేదించిన గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్, హుజూర్‌నగర్ ఎస్ఐ ముత్తయ్య, ఐడి పార్టీ సిబ్బంది రామారావు, నాగరాజు, శంభయ్యలను ఎస్పీ నర్సింహ ప్రత్యేకంగా అభినందించి రివార్డ్, ప్రశంసా పత్రాలు అందించారు.

## లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం ఎమ్మెల్యే బిఎల్‌అర్

*మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త*



సామాజిక సేవా దృక్పథంతో పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్న లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయంలోవివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు రాబోయే వేసవికాలం(మూడు నెలలు) లయన్స్‌క్లబ్‌అధ్వర్యంలో మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూవివిధ గ్రామాల నుండి పోటీ పరీక్షల సన్నద్ధం కొరకు వస్తున్న నిరుద్యోగ అభ్యర్థుల సౌకర్యార్థం తన సూచనలను పాటించివెంటనే ఈ కార్యక్రమాలు అమలు చేయడం హర్షనీయమన్నారు. ఇతర సంస్థలు, దాతలు ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్నినిరంతరం కొనసాగేలా సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, డాక్టర్ రాజు, రైస్‌మిల్లర్స్ గుడిపాటి శ్రీనివాస్-అనిత, లయన్స్‌క్లబ్ సభ్యులు కర్నాటి రమేష్, వెంకటేశ్వర్‌రావు, నాయుడు, కర్ర రాంరెడ్డి, యనగండ్ల లింగయ్య, పాశం మాధవరెడ్డి, మురహరి, రాంబాబు, కోల సైదులు, రాంబాబు, విజయభాస్కరరావు, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు రియల్ వ్యాపారుల ధర్నా

*చౌటుప్పల్, మార్చి 11 ప్రభాతవార్త*




ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు గడువును డిసెంబర్ 31వ తేదీ వరకు పొడిగించాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు మంగళవారం చౌటుప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 2022 సం.రం కంటే ముందు జరిగిన డాక్యుమెంట్స్‌ను యధా విధిగా ఎల్‌ఆర్‌ఎస్‌తో ప్రమేయం లేకుండా రిజిస్ట్రేషన్‌లు చేయాలని, 2022 తర్వాత ఏర్పాటు చేసిన లే-అవుట్లలోని ప్లాట్లకు మార్చి 31వ తేదీ గడువు విధించిన ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితులను పరిగణలోకి తీసుకుని డిసెంబర్ 31వ తేదీ వరకు పొడిగించాలని కోరారు. ఎల్‌ఆర్‌ఎస్‌తో ప్రమేయం లేకుండా ప్రతి ప్లాటు, ఇంటికి రిజిస్ట్రేషన్ చేసేలా తగు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్‌కు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరెపల్లి స్వామిగౌడ్, కేతరాజు శేఖర్, గోసుల సోమయ్య, ఎండి.చాంద్‌పాషా, రషీద్, కొయ్యడ గాలయ్య, కానుగుల శేఖర్, అంజయ్య, కత్తుల యాదయ్య, నల్ల అంజయ్య, అనంతుల నర్సింహా, చొమ్మకంటి గోపాల్, జెట్టి కృష్ణయ్య, జె.రామకృష్ణ, ఆవుల గణేష్, బద్దుల సుధాకర్ యాదవ్, ఎన్.వెంకటేశం, శ్రీనివాస్, సారయ్య, రాజు, సుక్క శ్రీశైలం, శ్రావణ్, ఎం.లింగస్వామి, నర్సింహా, డి.శ్రీను, కె.శ్రీను, అంజయ్య, ఎర్రబోతు దయాకర్‌రెడ్డి తదితరులున్నారు.

## పంచాయతీ కార్యదర్శి అనుమతితోనే ఇసుక రవాణా చేయాలి

**ఈనెల 31 తేదీ వరకు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు చేసుకోవాలి**

*రాజపేట, మార్చి 11 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రాజపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల ప్రత్యేక అధికారిణి శాంతి నిర్మల రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూసుకోవాలని గ్రామాలలో సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి అనుమతి ఉంటేనే ఇసుక అనుమతి ఇవ్వాలని ఇంచార్జ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు కి తెలిపారు. అదేవిధంగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులు మార్చి 31 తేదీ లోపు ఎల్. ఆర్ ఎస్ రుసుము చెల్లించిన వారికి 25!! సబ్సిడీ వర్తిస్తుందని పంచాయతీ కార్యదర్శులు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రత్యేక అధికారిణి తెలిపారు. అలాగే తాగునీటి సమస్య రాకుండా గ్రామాలలో పబ్లిక్ లేదా ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణని, గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నాగవేణి ,ఇంచార్జి తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి, ఎంపీఓ ఆవుల కిషన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# యాదాద్రిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

## యాదాద్రిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

## -వైభవంగా స్వామి వారికి అష్టోత్తర శతఘటాభిషేకం

## -స్వామివారి శృంగార డోలోత్సవంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

*యాదగిరిగుట్ట, మార్చి 11, ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి



ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల తేది.01.03 .2025 శనివారము నుండి తేది.11.03.2025 మంగళవారము వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడుతున్నాయి బ్రహ్మోత్సవములలో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ స్వామి వారి ఆలయములో .నిత్యారాధనల అనంతరము ఉదయం గం.1000లకు శ్రీ స్వామి వారికి అష్టోత్తర శతఘటాభిషేకం ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు అత్యంత వైభవముగా నిర్వహించారు.సాయంకాలము గం.900లకు శ్రీ స్వామి వారికి శృంగార డోలోత్సవమును ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చకబృందం, వేదపండితులు, పారాయణీకులు అత్యంత వైభవముగా నిర్వహించి బ్రహ్మోత్సవాలకు ముగింపు పలికారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరు ఎమ్.హనుమంతరావు. ఆలయ అనువంశిక ధర్మకర్త శ్రీ బి.నరసింహ మూర్తి , కార్యనిర్వహణాధికారి



ఎ.భాస్కరరావు , ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

### -అష్టోత్తర శతఘటాభిషేకం ప్రత్యేకత :

బ్రహ్మోత్సవములలో నిర్వహింపబడు శతఘటాభిషేక మహోత్సవము అనేక విశేషములకు నిలయమై ఉన్నది. ఘటము అనగా జీవుడనీ, అందులో ఉండు జలము ప్రకృతి సంబంధమైన వాసనలని, వాటిని సభక్తికముగా మంత్రపూర్వకముగా భగవదర్పణగావించినప్పుడు ప్రతి జీవి ధన్యజీవి కాగలదని ఉపనిషత్తులు పేర్కొనుచున్నవి. కలశములో ఉంచబడిన జలములు మంత్రాన్వితములై పంచామృత భరితములై ఫలపుష్ప రసాధులతో మేళితమై సుగంధ ద్రవ్యములతో పంచసూక్త పఠనములతో మంగళవాయిద్యముల మధ్య మూలవరులకు ఈ అభిషేక మహోత్సవము నిర్వహించెదరని, ఈ వేడుక విశ్వశాంతి లోక కళ్యాణం కోసం నిర్వహించబడుతుందని వేదపండితులు తెలిపారు.

### -శృంగార డోలోత్సవము ప్రత్యేకత :

డోలము అనగా ఊయల అని అర్థము. శ్రీ స్వామి వారికి అమ్మవారికి వివిధ నామ సంకీర్తనలతో శృంగార డోలోత్సవ వేడుక నిర్వహించుట ఎంతో విశేషం. మంచస్థం మధు సూధనం అని శృతి వాక్యం. డోలారూఢులైన స్వామి వారిని, అమ్మవారలను దర్శించిన భగవదనుగ్రహముచే మనోరథములు నెరవేరునని పురాణాదులలో తెలియజేయబడుచున్నది. శృంగార సంగర కిరీట లసద్వరాంగ అని ఆది శంకరులు శ్రీ స్వామిని స్తుతించుట ఈ శృంగార దోత్సవములోని అంతరార్థము.

# ఆధ్యాత్మిక సేవలలో ఐఎస్ఓ సర్టిఫికెట్ అందుకున్న యాదగిరిగుట్ట క్షేత్రం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానమునకు ప్రతిష్ఠాత్మకమైన ఐఎస్‌వో 9001:2015 సర్టిఫికేషన్ ను అందుకుంది. ఈ సర్టిఫికేషన్, వేడుకోవడం, ఆలోచన మరియు ఆధ్యాత్మిక అభ్యాసానికి అనుకూలమైన స్థలాన్ని అందించడంలో నాణ్యత నిర్వహణకు మన కట్టుబాటును మరింతగా బలపరిచినదిగా ప్రదర్శిస్తుంది.ఈ సర్టిఫికేషన్ లోతైన ఆధ్యాత్మిక సంబంధాలను సులభతరం చేయడం, అంతరంగ అవగాహనను ప్రోత్సహించడం మరియు అన్ని ఆధ్యాత్మిక అన్వేషకులకు శాంతమైన వాతావరణాన్ని నిర్ధారించడంలో మన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఐఎస్‌వో 9001:2015 సర్టిఫికేట్ ను అధికారికంగా శైలజ రామయ్యర్, ఐఏఎస్, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి , రెవిన్యూ (ఎండోమెంట్స్) , ఏ.భాస్కర్ రావు , ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి అందుకున్నారు.శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం ఐఎస్‌వో 22000:2018 సర్టిఫికేషన్‌ను సాధించి భక్తులకు ప్రసాదం పంపిణీలో నాణ్యత పరిరక్షణను నిర్ధారించుకుంది. 3ఈ గుర్తింపు ప్రసాదం తయారీ మరియు పంపిణీ లో ఉన్నత నాణ్యత మరియు భద్రతా ప్రమాణాలను



పాటించడంలో దేవస్థాన గుర్తింపు పొందింది.ఈ సందర్భంగా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ... ఐఎస్‌వో 22000:2018 సర్టిఫికేషన్ యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ప్రసాద తయారీ మరియు పంపిణీ ప్రక్రియలలో పాటించే అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను గుర్తించడం మాత్రమే కాదు, భక్తులకు పవిత్రమైన ప్రసాదాన్ని భద్రంగా, పరిశుభ్రంగా అందించడానికి మన కట్టుబాటును కూడా స్పష్టంగా తెలియజేస్తుందని పేర్కొన్నారు.

# నేటి నుండి ఎంచగూడెంలో కొమ్మలమ్మ జాతర

*కొత్తగూడెం మర్చి 11 ప్రభాతవార్త*

గిరిజన తెగల ఆరాధ్య దేవత అయిన కొమ్మలమ్మ జాతర మండలంలోని ఎంచగూడెం గ్రామంలో ప్రతి సంవత్సరం హోలీ పున్నమి ముందు వచ్చు బుధ గురు శుక్ర వారం రోజులలో కొలుచు కుంటారు. అదేవిధంగా ఈ సంవత్సరము 2025 మార్చి 12 13 14 అనగా బుధ, గురు, శుక్రవారము రోజులలో జాతర వైభవంగా జరుగునని కొమ్మలమ్మ జాతర నివారణ కమిటీ తెలిపారు. ఈ జాతర వాసం వారి వంశీయులు బండ గోత్ర తలపతులు ఆలూరి వంశీయులు వడ్డే గోత్రం వారు ప్రధాన వడ్డీలుగా యాల వంశీయులు వడ్డే గోత్రం వారు జలకపు వడ్డె గోత్రం వారు వడ్డీలుగా ఉంటూ జాతర నిర్వహిస్తామన్నారు. నేటి నుండి మెత్తి పానుపు ను సాగిరెడ్డిపల్లి జరుగునని తలం నిర్వహణ కారులు ఎంచగూడెం గ్రామానికి చెందిన వాసం సమ్మయ్య తలపతి , సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆలూరి కృష్ణ పటేల్, గోపాలపురం గ్రామానికి చెందిన వాసం వీరస్వామి, వడ్డేలు పూజారులు కోనాపురం గ్రామానికి చెందిన ఆలూరి బుచ్చయ్య, ఆలూరి శ్రీను, సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆలూరు శీను, మంద్రాయి గూడెం గ్రామానికి చెందిన యాలం లక్ష్మయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని వారు తెలిపారు.

# గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లుగా జిల్లా ఉపవైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద తెలిపారు, అనంతరం కీర్తిశేషులు లక్ష్మీపురం పెద్ద నాగమ్మ జ్ఞాపకార్థం గర్భిణీ స్త్రీలకు మరియు రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్ డ్రైఫ్రూట్ అందించడం జరిగింది గర్భిణీ స్త్రీలు ప్రతాపం వరకు మంచి పోషకాహారం కూరగాయలు ఆకుకూరలు పప్పు దినుసులు ఉన్న పోషకాలను తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్జ్ పోత రెడ్డి, చౌటుప్పల్ డివిజన్ హెల్త్ ఎడ్యుకేషన్ వసంత, సూపర్వైజర్ అరుంధతి, జలాల్ పూర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం హెచ్ పి డాక్టర్ రంజిత్, అనురాధ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# శ్రీ లక్ష్మి నారాయణ బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మినారాయణ స్వామి ఉత్సవమూర్తుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవము బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను దేవస్థానం చైర్మన్ అంకం వినోద్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికు హైదరాబాదులోని తన నివాసంలో అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్, మాజీ కౌన్సిలర్ మోటే రజిత రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి గునిగంటి వెంకటేష్ గౌడ్, దేవాలయ ధర్మకర్తలు మోటె మహేష్,చేరాల సుధీర్, కూరపాటి బాబు, వేషాల మురళి, కుసుమ వెంకటేశం,చేరాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఇండ్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## -ఇండ్ల నిర్మాణానికి రూ.15 లక్షల రూపాయలు ఇవ్వాలి

## -సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

రెక్కలే ఆస్తిగా ఉండి కాయ కష్టం చేసి ఉండడానికి ఇండ్లు లేని




పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ నాయకులు కోడే బాల్ నరసింహ అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ అనేకమంది పేదలు, అభాగ్యులు దున్నుకోవడానికి సెంటు భూమి లేక నిలువ నీడ కోసం ఇంటి స్థలం లేక, ఇండ్లు లేక ఎంత కాలం ఈ కష్టాలతో కాలం గడపాలని అన్నారు. పాలకులు మారిన పేదల బతుకులు మాత్రం మారే పరిస్థితి లేదని ఆవేదన వెలిబుచ్చారు. 70 సంవత్సరాల భారతావనితో ఇదిగో ఇల్లు, అదిగో ఇల్లు అని చెప్పారు తప్ప ఇచ్చినోడు మాత్రం ఒక్కడు లేడు అని అన్నారు. ఓట్ల కోసం మాయమాటలు చెప్పుడు తప్ప అమలు చేసే పరిస్థితి లేదని అన్నారు. అనేకమంది పోచంపల్లి పట్టణంలో ఇండ్లు లేక ఇంటి అద్దెలు చెల్లించక నరకయాతన పడుతున్నారని ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పోచంపల్లి పట్టణంలో ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు. ఇంకా ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, పొన్నముని కృష్ణ, గూడూరు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.